WWW.TELUGUJYOTHIDAILY. IN
www.epapertelugujyothidaily.in
PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 110 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | ఆదివారం 30 ఆగస్టు 2026 | పేజీలు : 6 | వెల : 4-00


PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ..
అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న
తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు
నపత్రికలో పనిచేయుటకు అనుభవం,
ఆసక్తి గల వారికి అవకాశం కలదు.
కలిగినవారు సంప్రంచగలరు

సెల్ : 97009 59506

## ఖర్గే సభా వేదికను శుద్ధి చేయడం నేరమే



- వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి: రాహుల్ డిమాండ్
- ఖర్గే సభా వేదికను శుద్ధి చేయడంపై రాహుల్ ఆగ్రహం
- బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు పెట్టాలని డిమాండ్
- బీజేపీ, ఆర్ఎస్ఎస్ వైఖరి అంటరానితనానికి మరో రూపం

## ఎల్ఓసీ వద్ద పాక్ డ్రోన్ కలకలం



- సరిహద్దు వెంబడి బలగాల ముమ్మర గాలింపు
- మెంధర్ సెక్టార్‌లోని బాలాకోట్ ప్రాంతంలో డ్రోన్ గుర్తింపు
- సరిహద్దు దాటి పాక్ వైపు వెళ్లినట్లు అధికారుల వెల్లడి
- అనుమానాస్పద కదలికలపై ఉధంపూర్, కతువా, రాజౌరిలోనూ సెర్చ్ ఆపరేషన్లు



## మహా విధ్వంసం

- ప్రళయం మిగిల్చిన విషాదం
- సర్వం కోల్పోయి, గల్లంతైన ఆప్తుల కోసం అన్వేషిస్తున్న నేపాల్‌లోని కుటుంబాలు
- నేపాల్ ఆకస్మిక వరదలు
- 600 దాటిన మృతుల సంఖ్య
- శవాల ఫొటోల వద్ద కుటుంబాల రోదనలు
- మరోవైపు ఆసుపత్రుల వెలుపల, చికిత్స పొందుతున్న క్షతగాత్రుల వివరాలను చూసేందుకు కుటుంబాలు బారులు తీరుతున్నాయి

# ఓటర్ల పరిశీలనలో అనేక లోపాలు



- సర్‌పై అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు పొడిగించండి
- అర్హత ఉన్న ఒక్క ఓటు కూడా పోవద్దు
- అనర్హులైన ఓటరు ఎవరూ జాబితాలో చేరకూడదు
- సీఈసీకి రేవంత్ రెడ్డి లేఖ
- కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్‌కు సీఎం రేవంత్ రెడ్డి లేఖ
- ఎస్ఐఆర్‌కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపిన సీఎం

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఐఆర్ గడువు పొడిగించాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌లకు మరో నాలుగు వారాలు సమయం ఇవ్వడంతో పాటు తుది ఓటర్ల జాబితా ప్రచురణ తేదీ సవరించాలని సీఈసీ జ్ఞానేష్ కుమార్‌కు సీఎం లేఖ రాశారు. ఓటర్లకు అవసరమైన సహాయం అందించేందుకు పట్టణ ప్రాంతాల్లో హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. కనీసం రెండు సార్లు గ్రామ, వార్డు సభలు నిర్వహించి ముసాయిదా ఓటరు జాబితాను చదివి వినిపించాలన్నారు. అర్హత ఉన్న ఒక్క ఓటు కూడా పోవద్దన్న సీఎం రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం ఇచ్చేందుకు సిద్ధమని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియ కారణంగా అర్హత ఉన్న ఒక్క ఓటరు పేరు



## 'సర్' నోటీసుల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

- బీఎల్వోలు ఓటర్లకు నోటీసులు వ్యక్తిగతంగా ఇవ్వాలని సీఈవో స్పష్టం
- రెండు రోజుల ముందు విచారణ ప్రాంతం, తేదీ, సమయం ఓటర్లకు తెలపాలి
- నోటీసుల జారీ, విచారణ, వివరణల నమోదు ప్రక్రియలపై జిల్లాల కలెక్టర్లతో సీఈవో సుదర్శన్ రెడ్డి సమీక్ష

## బర్డ్‌ఫ్లూ వ్యాప్తిపై డబ్ల్యూహెచ్ఓ అలర్ట్

- భారత్ అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచన
- భారత్‌లో పెరుగుతున్న స్వైన్‌ఫ్లూ వ్యాప్తి
- అంతలోనే బర్డ్‌ఫ్లూ అలర్ట్ ఇచ్చిన ప్రపంచ ఆరోగ్య సంస్థ
- భారత్ వన్ హెల్త్ విధానాన్ని బలోపేతం చేయాలని సూచించిన ఆరోగ్య నిపుణులు



## మహారాష్ట్ర సమ్మతి పొందడమే ప్రధాన లక్ష్యం



- సాగునీటి ప్రయోజనాలను తిరిగి సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేస్తోంది
- తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత నదిపై 152 మీటర్ల స్థాయిలో బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర సమ్మతి సాధించడమే ప్రధాన లక్ష్యం
- నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- ప్రతిపాదన కార్యరూపం దాల్చితే దాదాపు 80 టీఎంసీల ప్రాణహిత జలాలను భారీ ఎత్తిపోతల అవసరం లేకుండా సహజ గురుత్వాకర్షణ ద్వారా సుందిళ్ల బ్యారేజీ వరకు తరలించే అవకాశం ఏర్పడుతుంది

హైదరాబాద్

ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పునరుజ్జీవింపజేసి తెలంగాణ రైతులకు ఉద్దేశించిన సాగునీటి ప్రయోజనాలను తిరిగి సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముం దడుగు వేస్తోందని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత నదిపై 152 మీటర్ల స్థాయిలో బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర సమ్మతి సాధించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతిపాదన కార్యరూపం దాల్చితే దాదాపు 80 టీఎంసీల ప్రాణహిత జలాలను భారీ ఎత్తిపోతల అవసరం లేకుండా సహజ గురుత్వాకర్షణ ద్వారా సుందిళ్ల బ్యారేజీ వరకు తరలించే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. సెప్టెంబర్ ఒకటిన కేంద్ర జల్‌శక్తి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ, మహారాష్ట్ర మధ్య జరగనున్న అంతర్రాష్ట్ర చర్చల నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ సచివాలయంలో ఉన్నతస్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, ఇంజనీర్లు సమావేశంలో పాల్గొన్నారు. దిల్లీ సమావేశంలో రాష్ట్రం తరఫున వినిపించాల్సిన సాంకేతిక, న్యాయపరమైన వాదనలు,



## హిమాలయాల్లో 'మంచు' ముప్పు

- భారత్‌లో 195 హైరిస్క్ సరస్సులు
- బద్దలైతే జలప్రళయమే!
- హిమాలయాల్లో 7,500 హిమానీనద సరస్సులు
- భారత్‌లో 195 సరస్సులు అత్యంత ప్రమాదకరంగా గుర్తింపు
- సిక్కింలోనే 25 హైరిస్క్ సరస్సులు
- గంగా పరివాహక ప్రాంతంలో 4,700 సరస్సులు

# సెప్టెంబర్ 7నుంచి అసెంబ్లీ సమావేశాలు

- ఎమ్మెల్యేలకు శాసనసభ కార్యదర్శి సమాచారం
- సెప్టెంబర్ 7నుంచి అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు
- సభ్యులకు సమాచారం ఇచ్చిన శాసనసభ, శాసన మండలి కార్యదర్శులు
- ప్రజా ప్రాముఖ్యత కలిగిన అంశాలపై ప్రశ్నలు ఇవ్వాలని ఎమ్మెల్యేలకు శాసనసభ కార్యదర్శి సూచన
- వర్షాకాల సమావేశాలు వాడివేడిగా సాగే సూచనలు



హైదరాబాద్

తెలంగాణ శాసనసభ వర్షాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి అసెంబ్లీ, శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఉభయ సభల సభ్యులకు శాసనసభ, మండలి కార్యదర్శుల నుంచి అధికారికంగా సమాచారం అందింది. సెప్టెంబర్ 7న ఉదయం 10 గంటలకు అసెంబ్లీ, మండలి సమావేశాలు ప్రారంభమవుతాయి. ఈ వర్షాకాల సమావేశాల్లో పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న పలు ముఖ్యమైన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు, ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు విపక్షాలు కూడా సిద్ధమవుతున్నాయి. దీంతో ఈసారి వర్షాకాల సమావేశాలు వాడివేడిగా సాగే సూచనలు కనిపిస్తున్నాయి. వర్షాకాల సమావేశాలు ఎన్ని రోజుల పాటు కొనసాగుతాయనేది బిజినెస్ అడ్వైజరీ కమిటీ-బీఏసీ సమావేశంలో నిర్ణయించనున్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, కొత్త బిల్లుల ఆమోదం లాంటివి ప్రభుత్వ అజెండా గా ఉంటాయి. వచ్చే నెల 2లోపు ఇవి అందించాలి వర్షాకాల

# కూకట్ పల్లి నియోజకవర్గానికి 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి అభివృద్ధి చేసిందేమీ లేదు

**కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి చెందింది...**
**బహిరంగ చర్చకు సిద్ధమా?**
**మొదటిసారి కౌన్సిలర్ గా పోటీ చేసినప్పుడు నీ ఆస్తులు ఎంత ప్రస్తుతం మీ ఆస్తుల విలువ ఎంత...?**
**నియోజకవర్గంలోని చెరువులను, నాలాలు, కుంటలను కబ్జా చేసి సొమ్ము చేసుకున్నది ఎవరు?**
**22ఏ విషయంలో కృష్ణరావు ఉరి, హత్య, ఆత్మహత్య" అంటూ ప్రజల సానుభూతి కోసం నాటకాలు**
**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన బండి రమేష**



**కూకట్ పల్లి, ఆగస్టు 29 (తెలుగు జ్యోతి) :**

పది సంవత్సరాలు శాసనసభ్యుడుగా ఉన్న కృష్ణారావు కూకట్ పల్లి నియోజకవర్గానికి చేసిందేమీ లేకపోగా స్థాయిని మించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చౌకబారు విమర్శలు చేస్తున్నాడని ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ తాము సహించబోమని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. కృష్ణారావు హయాంలో నియోజకవర్గ పరిధిలోని చెరువులు నాళాలు కుంటలు మొత్తం కబ్జా చేశారని ఆయన ధ్వజమెత్తారు హస్మత్ పేట సర్వే నెంబర్ వన్ లో 100 ఎకరాలకు పది ఎకరాలు మిగిల్చారని అల్లాపూర్ లో నాలుగు ఎకరాలకు 2 ఎకరాలు, గోపాల్ నగర్లో 10 ఎకరాల ఖాళీ స్థలాన్ని కబ్జా చేసి కృష్ణారావు అతని అనుచరులు సొమ్ము చేసుకున్నారని రమేష్ విమర్శించారు. పిజెఆర్ హయాం నుంచి నేటి వరకు కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధిపై టిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాము సిద్ధమని రమేష్ సవాల్ విసిరారు. మొదటిసారి కౌన్సిలర్ గా పోటీ చేసినప్పుడు నీ ఆస్తులు ఎంత ప్రస్తుతం మీ ఆస్తుల విలువ ఎంత అంటూ ఎమ్మెల్యే కృష్ణారావును ప్రశ్నించారు బండి రమేష్ శనివారం కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో బ్లాక్, డివిజన్ అధ్యక్షులతో కలిసి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూనే టిఆర్ఎస్ పాలనపై నిప్పులు చెరిగారు. 22 ఏ విషయంలో కృష్ణరావు " ఉరి, హత్య, ఆత్మహత్య" అంటూ ప్రజల సానుభూతి కోసం నాటకాలు ఆడుతున్నాడని అతన్ని చంపాల్సిన అవసరం మాకు లేదన్నారు ముఖ్యమంత్రిపై విమర్శలు చేసే సమయంలో నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని రమేష్ కృష్ణారావును హెచ్చరించారు. హౌసింగ్ బోర్డ్ స్థలాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమ్ముకుంటుందన్న కృష్ణారావు విమర్శ పై రమేష్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు టిఆర్ఎస్ హయాంలో వేల ఎకరాల ప్రభుత్వ భూములను విచ్చలవిడిగా అమ్ముకున్నారని అది నీకు కనిపించలేదా అని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంగా వారికి ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్తు, గ్యాస్, రేషన్ కార్డులు పంపిణీ, పెట్రోల్ బంకులు, బస్సులు, ఇందిరమ్మ ఇళ్లు కేటాయింపు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. రానున్న ప్రతి ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందన్నారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం ఫ్లైఓవర్లు అండర్పాస్ బ్రిడ్జిలు, లింకు రోడ్స్, స్కై వాక్ వంతెనలు నిర్మిస్తుందన్నారు. రాష్ట్ర ప్రజల వైద్యం కోసం రూ.10 లక్షల బీమా సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రభుత్వం రాగానే 70 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, విద్యా విధానంలో నూతన వరవడిని ప్రవేశపెట్టిందన్నారు.

# ఖైరతాబాద్ నియోజకవర్గ సమస్యలపై ఎంజీఆర్ నియోజకవర్గం పర్యటన

**తెలుగు జ్యోతి ఆగస్టు 29 హైదరాబాద్ :**

ఖైరతాబాద్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో గత కొన్ని నెలలుగా నెలకొన్న తాగునీరు, సీవరేజ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ "సమస్యలపై సమరం" కార్యక్రమంలో భాగంగా ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఎవీఔడాదీ ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ మరియు జ+వీ ప్రభు గారిని కలిసిన ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ మన్నె గోవర్ధన్ రెడ్డి (MGR) గారు వినతి పత్రం ద్వారా సమస్యలను తెలిపారు .

**ఈ సందర్భంగా MGR గారు మాట్లాడుతూ..**

నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో సీవరేజ్ సమస్య తీవ్రంగా ఉందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా +ఎవీజ కమిటీ హాల్ నుంచి శ్రీనివాస నగర్ నుండి దీజీ= నగర్ వరకు, ఆంధ్ర గల్లీ, న్యూ జదీ× క్వార్టర్స్, ఖైరతాబాద్



ప్రాంతాల్లో సీవరేజ్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, మురుగు నీరు రోడ్లపైకి వచ్చి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్యం, పారిశు ద్ధ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని జ+వీ ప్రభు గారిని MGR గారు కోరారు. MGR గారి వినతిపై MGR ప్రభు గారు సానుకూలంగా స్పందించి, సమస్యలను పరిశీలించి తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని MGR గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గజ్జల ఆనంద్ గారు, శ్యామ్ గౌడ్, బిట్ల శ్రీనివాస్, శ్రీనివాస్, షౌరిరాజ్, నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం...

**మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన ప్రిన్సిపాల్ నళిని శ్రీ...**
**ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా సాగిన వేడుకలు...**

**బోనకల్ ఆగస్టు 29 తెలుగు జ్యోతి ప్రతినిధి;**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి నళిని శ్రీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని భారత హాకీ దిగ్గజం, హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ప్రిన్సిపాల్ నళిని శ్రీఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నళిని శ్రీ మాట్లాడుతూ భారత క్రీడారంగానికి, ప్రపంచ హాకీ చరిత్రకు మేజర్ ధ్యాన్ చంద్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన జీవితంలోని ముఖ్య విశేషాలను విద్యార్థులకు వివరిస్తూ,ఆగస్టు 29, 1905న ఉత్తరప్రదేశ్‌లో జన్మించిన ధ్యాన్ చంద్, చిన్నతనం నుంచే క్రీడలపై ఎంతో ఆసక్తి పెంచుకున్నారు. అనంతరం భారత సైన్యంలో చేరి, అక్కడ హాకీ క్రీడలో తన అసమాన ప్రతిభను చాటుకున్నారు. పగటిపూట సైనిక విధుల్లో ఉంటూ, రాత్రి వేళల్లో చంద్రుని వెలుతురులో కఠిన సాధన చేసేవారు. రాత్రిపూట శ్రమించే ఆయన పట్టుదలను చూసి ఆయనకు 'చంద్' అనే పేరు స్థిరపడిపోయింది.1928, 1932, మరియు 1936 ఒలింపిక్స్ క్రీడల్లో భారత హాకీ జట్టుకు ప్రాతినిధ్యం




వహించి వరుసగా మూడు సార్లు బంగారు పతకాలు సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా 1936 బెర్లిన్ ఒలింపిక్స్‌లో ఆయన చూపిన అద్భుత ఆటతీరు ప్రపంచవ్యాప్తంగా భారత హాకీ ఖ్యాతిని నలుదిశలా చాటిచెప్పింది.హాకీ స్టిక్‌పై బంతిని అద్భుతంగా నియంత్రిస్తూ, అసాధారణమైన డ్రిబ్లింగ్, గోల్స్ చేసే నైపుణ్యంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసేవారు. అందుకే ప్రపంచం ఆయనను 'హాకీ మాంత్రికుడు'అని సగౌరవంగా పిలుచుకుంది.క్రీడలతో పాటు సైన్యంలో అందించిన సేవలకు గానూ ఆయనకు 'మేజర్' హోదా దక్కింది. ఆయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 1956లో దేశ మూడో అత్యున్నత పౌర పురస్కారమైన 'పద్మభూషణ్' తో సత్కరించింది. ధ్యాన్ చంద్ డిసెంబర్ 3, 1979న మరణించారు. ఆయన జయంతి రోజైన ఆగస్టు 29ను భారత ప్రభుత్వం అధికారికంగా జాతీయ క్రీడా దినోత్సవం గా నిర్వహిస్తోంది. క్రమశిక్షణ, నిరంతర సాధనే విజయానికి మూలసూత్రం"కేవలం ప్రతిభ ఒక్కటే గొప్ప విజయాన్ని అందించదు. దానికి క్రమశిక్షణ, నిరంతర సాధన, పట్టుదల, దేశభక్తి తోడైనప్పుడే చరిత్రలో నిలిచిపోయే విజయాలను సాధించగలమని ధ్యాన్ చంద్ జీవితం నిరూపించింది" అని ప్రిన్సిపాల్ అన్నారు. విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని క్రీడలు, చదువుతో పాటు జీవితంలో ఉన్నతమైన క్రమశిక్షణను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు**

ఈ వేడుకల్లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అంతోటి తిరుపతిరావుతో పాటు అధ్యాపకులు జోనతాన్ బాబు, రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం, పద్మావతి, రామకృష్ణ, రమేష్, ప్రియ కుమార్ రెడ్డి, మురళీకృష్ణ, యశోద, శాంతి ప్రియలు పాల్గొన్నారు.?అలాగే లైబ్రేరియన్ మోహన్, యుడిసి మదర్ సాహెబ్, జశ్వంత్, అరుణలతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ఎస్.టీ.పి ప్లాంట్ నుంచి వస్తున్న దుర్వాసన...భారీ శబ్దాలతో ఇబ్బంది పడుతున్న స్థానిక ప్రజలు



**తక్షణమే సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, ఆగస్టు 29 (తెలుగు జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్ లోని రెయిన్బో విస్తా వద్ద ఎస్.టి.పి ప్లాంట్ ను శనివారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. ప్రధానంగా ఆ చుట్టుపక్కల ప్రాంత ప్రజలు ఎస్.టి.పి ప్లాంట్ నుంచి వస్తున్న దుర్వాసన, భారీ శబ్దాలతో ఇబ్బంది పడుతున్న నేపద్యంలో అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఫతేనగర్, కెపిహెచ్బి ప్రాంతాల్లో నిర్మించిన ప్లాంట్లు వద్ద ఈ సమస్య లేదని ఇక్కడే ఎందుకు ఈ విధంగా వస్తుందో అధికారులు వెంటనే పరిశీలించి పరిష్కారం చూపాలని, లేనియెడల తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సమస్యను పరిష్కరించే దిశగా వెళ్లాలని ఏమైనా ఇబ్బంది ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, జనరల్ సెక్రటరీ వెంకటేష్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిఈఐఆర్ పోర్టల్‌తో పోగొట్టుకున్న ఫోన్లు లభ్యం






**రూ.15 లక్షల 50 వేల విలువగల 98 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత బాలానగర్ డివిజన్ ఏసీపీ నరేష్ రెడ్డి**

**బాలానగర్, ఆగస్టు 29 (తెలుగు జ్యోతి) :**

బాలానగర్ ఏసీపీ డివిజన్ పరధిలోని బాలానగర్, అల్లాపూర్, కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ ప్రాంతాల్లో సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు బాలానగర్ డివిజన్ పోలీసులు ఊరటనిచ్చారు. సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి స్వాధీనం చేసుకున్న 98 మొబైల్ ఫోన్లను, దాదాపు రూ.15 లక్షల 50 వేలు ఉంటుందని, శనివారం ఏసీపీ నరేష్ రెడ్డి తన కార్యాలయంలో బాధితులకు స్వయంగా అందజేశారు. ఫోన్లను తిరిగి పొందిన బాధితులు పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ ఫోన్ పోగొట్టుకున్న బాధితులు ఏమాత్రం ఆందోళన చెందవద్దని, వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లోని సైబర్ హెల్ప్ డెస్క్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. సిఈఐఆర్ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా పోయిన ఫోన్ల వివరాలను నమోదు చేస్తే, సాంకేతిక పరిజ్ఞానంతో వాటిని త్వరగా గుర్తించి యజమానులకు అప్పగిస్తామని తెలిపారు. అనంతరం, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించి ఫోన్లను రికవరీ చేసిన బాలానగర్ సీఐ ప్రశాంత్, అల్లాపూర్ సీఐ నవీన్ కుమార్, కూకట్ పల్లి సీఐ స్వామి గౌడ్, డీఐలు బానోత్ సక్రమ్, శేఖర్ రెడ్డి, క్రైమ్ టీమ్ ఏఎస్ఐ హనుమయ్య, కానిస్టేబుల్ లను ఇతర సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

## ఎదురుగూడెం లో నూతన ఎల్లమ్మ తల్లి దేవాలయంలో రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్.

**తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 29 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**



సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలంలోని ఎదురుగూడెం గ్రామంలో నూతన ఎల్లమ్మ తల్లి మరియు రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్. వారితోపాటు ఏం విట్టల్ కొండాపూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు. పి గోవర్ధన్ రెడ్డి మాజీ సర్పంచ్ మండల బిఆర్ఎస్ కార్యదర్శి, గ్రామ సర్పంచ్ సత్యనారాయణ, ఉప సర్పంచ్ ,బి మల్లేశం, జి మోహన్ గౌడ్ మాజీ ఎంపీటీసీ సభ్యులు, రామ్ రెడ్డి, కిష్టారెడ్డి, నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, ప్రతాపరెడ్డి, సాయి రెడ్డి, రత్నం, డాకూరి శేఖర్ మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్, డి నారాయణ, నర్సింలు ,సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక



# మరిదు రాములు భౌతికకాయానికి ఘన నివాళి..

**ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం మాజీ అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ పరామర్శ...**
**కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన నాయకులు...**

బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 29
తెలుగు జ్యోతి ప్రతినిధి;

ఖమ్మం జిల్లా బోనకల్ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వయోధిక్యులు మరిదు రాములు (80) శనివారం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి చెందిన విషయం తెలుసుకున్న పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, గ్రామ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బోనకల్ మాజీ జడ్పీటీసీ బానోతు కొండ, బోనకల్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (సహకార సంఘం) మాజీ అధ్యక్షుడు గుండపనేని సుధాకర్ రావు మృతుడు మరిదు రాములు నివాసానికి చేరుకుని, ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను, బంధువులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**మాజీ జడ్పీటీసీ బానోతు కొండ మాట్లాడుతూ..**

గ్రామ వయోధిక్యులు మరిదు రాములు మరణం ఆయన



కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు మరియు గ్రామానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. రాములు ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. మృతుడి కుటుంబానికి తాము అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు చిట్టూరి శ్రీనివాస ప్రసాద్, మరీదు శేషులతో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ ప్రముఖులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని మరిదు రాములుకు నివాళులర్పించారు.

# శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో గణేష్ ఉత్సవాల ముందస్తు సమన్వయ సమావేశం

**నారాయణ్ అమిత్ ఐఏఎస్ అధ్యక్షతన**
**అన్ని శాఖల అధికారులతో కీలక సమీక్ష**
**గణేష్ ఉత్సవాలు, నిమజ్జన వేడుకలకు**
**పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశం**
**ట్రాఫిక్, శాంతిభద్రతలు, రహదారులు,**
**విద్యుత్, తాగునీటిపై ప్రత్యేక దృష్టి**
**భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా**
**శాఖల సమన్వయంతో పనిచేయాలని సూచన**

శేరిలింగంపల్లి, ఆగస్టు 29 (తెలుగుజ్యోతి):







వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఉన్నతస్థాయి ముందస్తు సమన్వయ సమావేశం నిర్వహించారు. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్, పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, నీటిపారుదల, విద్యుత్, రహదారులు--భవనాల శాఖ, జలమండలి తదితర ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాల సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు.

**పటిష్ట భద్రత, ట్రాఫిక్ నియంత్రణ**

ఉత్సవాల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జన ఊరేగింపు మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళికను సిద్ధం చేయాలని ట్రాఫిక్ అధికారులను ఆదేశించారు.

**నిమజ్జన చెరువుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు**

హైడ్రా, నీటిపారుదల శాఖలు సంయుక్తంగా నిమజ్జన చెరువుల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్రేన్లు, లైటింగ్ తదితర సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు.

**రహదారులు, విద్యుత్, తాగునీటిపై దృష్టి**

గణేష్ విగ్రహాల ఊరేగింపులు సాగే ప్రధాన రహదారుల్లోని గుంతలను వెంటనే పూడ్చివేసి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నవరాత్రి ఉత్సవాల సమయంలో, నిమజ్జనం రోజున విద్యుత్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖకు సూచించారు. అవసరమైన చోట విద్యుత్ తీగలను సరిచేసి అదనపు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని తెలిపారు.నిమజ్జన ఘాట్లు, ఉత్సవాల పరిసర ప్రాంతాల్లో నిరంతర తాగునీటి సరఫరా చేయాలని జలమండలి అధికారులకు సూచించారు. అలాగే పారిశుద్ధ్య విభాగం నిరంతరం చెత్త తొలగింపు చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పర్యావరణహిత మట్టి వినాయకులను పూజించేలా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఉత్సవ కమిటీలకు అధికారులు పిలుపునిచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను వైభవంగా నిర్వహించేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ సూచించారు.

ఈ సమావేశంలో జోన్ పరిధిలోని అన్ని సర్కిళ్ల ఉప కమిషనర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకు చింతకాని చేరిన పాదయాత్ర...

**రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకోవాలి: మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు...**
**టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కరుణశ్రీకి వినతిపత్రం...**
**కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం నాయకుల సంఘీభావం...**

చింతకాని ఖమ్మం జిల్లా ఆగస్టు
29 తెలుగు జ్యోతి ప్రతినిధి;







రాష్ట్రంలోని జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో చేపట్టిన ఖమ్మం జిల్లా స్థాయి పాదయాత్ర శనివారం చింతకాని మండల కేంద్రానికి చేరుకుంది. స్థానిక ముత్యాలమ్మ గుడి సెంటర్ నుంచి ప్రారంభమైన పాదయాత్రలో స్థానిక జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు.జర్నలిస్టుల పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కన్నెబోయిన గోపి యాదవ్, మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు సంఘీభావం ప్రకటించి పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం గాంధీ బొమ్మ సెంటర్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ర్యాలీగా బస్టాండ్ ప్రాంతానికి చేరుకున్న పాదయాత్రకు బీఆర్ఎస్ నాయకులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు,మంకెన రమేష్,గురజాల హనుమంతరావు,గడ్డం రమణ మరియు సర్పంచులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం విషయంలో వెంటనే చొరవ తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడం న్యాయమైన చర్య అని, రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసే దిశగా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని అన్నారు.అనంతరం పాదయాత్ర తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుంది. టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు, స్థానిక జర్నలిస్టులు తహసీల్దార్ కరుణశ్రీకి వినతిపత్రం అందజేశారు. స్థానిక జర్నలిస్టులు ఇంటి ప్రసాద్, ఎన్నబోయిన సురేందర్, గడ్డం విజయ్, శెట్టి సురేష్ తదితరులు వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు.రాష్ట్రంలోని జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసేలా ప్రభుత్వానికి తమ వినతిని తెలియజేయాలని తహసీల్దార్‌ను కోరారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఖదీర్, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి తేనే వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు దువ్వా సాగర్, సహాయ కార్యదర్శి కొత్త యాకేష్, టిబీజేఏ జిల్లా కార్యదర్శి మానుకొండ రవికిరణ్, స్టేట్ కౌన్సిల్ సభ్యురాలు నలబోల మధుశ్రీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి.ఎస్. చక్రవర్తి, రాష్ట్ర నాయకుడు మారెడ్డి నాగేందర్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, దగ్గుపాటి మాధవరావు, జానీ పాషా, కొరకొప్పుల రాంబాబు, గుడిమెట్ల మోహన్‌రావు పాల్గొన్నారు.అలాగే టిబీజేఏ కెమెరామెన్స్ జిల్లా కార్యదర్శి భూక్యా గణేష్, కోశాధికారి యూసఫ్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు అర్షద్, నాయకులు గంగుల గోపి, మందా శరత్, చిర్రా పవన్, తిరుపతిరావు, ఎండి షకీల్ మహ్మద్, సామ్రాట్ గుప్తా, కెదాసి కిరణ్‌కుమార్‌తో పాటు మండలంలోని పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పీ టి సి కొండల్ రెడ్డి నివాసంలో సత్యనారాయణ వ్రతం.



**పూజా కార్యక్రమంలో పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్.**
**ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు.**


తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 29 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా న్యూస్, మాజీ జెడ్పిటిసి కొండల్ రెడ్డి నివాసంలో నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమం లో సంగారెడ్డి జిల్లా సభ్యులు చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం కొండల్ రెడ్డి కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే ఆప్యాయంగా మాట్లాడారు. సత్యనారాయణ స్వామి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషం, ఐశ్వర్యం వెల్లి విరియాలనీ ఎమ్మెల్యే కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, కంది మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి. నగేష్, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు స్థానిక నాయకులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## 35 ఏళ్ల విద్యుత్ సేవలకు నేడు వీడ్కోలు

**పదవీ విరమణ పొందనున్న బి. వేణుగోపాల స్వామి**
**అంకితభావంతో అందించిన సేవలు అభినందనీయం: రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు ఎం.డి. షౌకత్ పాషా**

తెలుగు జ్యోతి న్యూస్
కుత్బుల్లాపూర్:ఆగస్టు 29





తెలంగాణ విద్యుత్ ప్రసార సంస్థలో 35 ఏళ్లపాటు అంకితభావంతో సేవలందించిన బి. వేణుగోపాల స్వామి నేడు పదవీ విరమణ పొందనున్నారు. షాపూర్‌నగర్‌లోని 220/132/33 కేవీ విద్యుత్ ఉపకేంద్రంలో ఏడీగా విధులు నిర్వహించిన ఆయన విద్యుత్ రంగంలో తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారు. వేణుగోపాల స్వామి పదవీ విరమణ సందర్భంగా తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి. షౌకత్ పాషా అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. మూడు దశాబ్దాలకు పైగా సాగిన ఉద్యోగ ప్రస్థానంలో సంస్థ పట్ల నిబద్ధతతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యుత్ సంస్థ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు, సహచర ఉద్యోగులతో కలసి పనిచేసిన తీరు స్ఫూర్తిదాయకమని షౌకత్ పాషా పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ప్రారంభమయ్యే నూతన జీవిత ప్రయాణం ఆరోగ్యం, ఆనందం, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. బి. వేణుగోపాల స్వామికి తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల యూనియన్ తరపున హృదయపూర్వక పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

## సంగారెడ్డి జిల్లా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు (ఏడీఏ) డాక్టర్ వైద్యనాథ్ కు సన్మానం.

తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 29 సంగారెడ్డి ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు (ఏ డి ఏ) డాక్టర్ వైద్యనాథ్ కు సివిల్ సప్లయర్స్ విజిలెన్స్ మానిటరింగ్ రావు కమిటీ డైరెక్టర్ సామ్రాట్ గోవర్ధన్ జిల్లా వ్యవసాయ అధికారి డిఏఓ కార్యాలయం సూపర్డెంట్ ఎస్ శాంత కుమార్ ,సివిల్ అసిస్టెంట్ శ్యాంసుందర్, సీనియర్ అసిస్టెంట్ ముఖిం బేగం, జూనియర్ అసిస్టెంట్ రాజు, అగ్రికల్చర్ ఆఫీసర్ ఏఈఓ బి శ్రీకాంత్, మరియు అగ్రికల్చర్ విద్యార్థి శ్రీనాథ్ పాల్గొన్నారు.



# "మజర్ ఖాన్ అరెస్ట్.. మరి ల్యాండ్ గ్రాబర్ల సంగతేంటి?"

**రూ.3 లక్షల భూ మోసం కేసులో రియల్ ఎస్టేట్ వ్యాపారి అరెస్ట్**

**తెలుగు జ్యోతి న్యూస్ సూరారం: ఆగస్టు 29**

సూరారం: భూమి విక్రయిస్తానని నమ్మించి రూ.3 లక్షలు తీసుకుని స్థలం రిజిస్ట్రేషన్ చేయకుండా, నగదు కూడా తిరిగి ఇవ్వలేదన్న ఫిర్యాదుపై సూరారం పోలీసులు ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారిని అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. బాలానగర్‌కు చెందిన లిమజర్ ఖాన్ (51)లిను క్రైమ్ నం. 621/2026, BNS సెక్షన్ 318(4) r/w 316(2) కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

**80 గజాల స్థలం పేరుతో నగదు స్వీకరణ**

కైసర్ నగర్‌కు చెందిన రామ తులసి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. 2019లో కైసర్ నగర్‌లో 80 చదరపు గజాల స్థలాన్ని విక్రయిస్తానని మజర్ ఖాన్ హామీ ఇచ్చి, ఆమె వద్ద నుంచి రూ.3 లక్షల నగదును తీసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే నగదు తీసుకున్న తర్వాత స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో పాటు, తీసుకున్న మొత్తాన్ని కూడా తిరిగి ఇవ్వలేదని తెలిపారు.

డబ్బులు లేదా స్థలం ఇవ్వాలని పలుమార్లు కోరినా స్పందించకపోవడంతో బాధితురాలు ఇటీవల సూరారం పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు, అందిన సమాచారం మేరకు మజర్ ఖాన్‌ను అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. కోర్టు ఆదేశాలతో నిందితుడిని న్యాయ రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

**గతంలోనూ 9 కేసులు**

పోలీసుల వివరాల ప్రకారం.. మజర్ ఖాన్‌పై గతంలో మియాపూర్, జీడిమెట్ల, సూరారం, దుండిగల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 9 కేసులు నమోదై ఉన్నాయి. భూ వివాదాలు, భూ మోసాలు, అక్రమ భూ లావాదేవీలకు సంబంధించి అతడి పేరు పోలీసుల దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఒకే స్థలాన్ని పలువురికి విక్రయించడం, ఖాళీ స్థలాలను ఆక్రమించుకోవడం, అడ్డుగా వచ్చిన వారిని బెదిరించడం వంటి ఆరోపణలు కూడా ఉన్నాయని పోలీసులు పేర్కొన్నారు.

అదేవిధంగా బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మజర్ ఖాన్‌పై రౌడీ షీట్ కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

**భూ మోసాలపై కఠిన చర్యలు**

సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో భూ కబ్జాలు, భూ మోసాలు, అక్రమ భూ లావాదేవీలకు పాల్పడే వ్యక్తులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.. మజర్ ఖాన్ అరెస్ట్‌తోనే భూ మోసాలకు చెక్ పడుతుందా సర్వే నంబర్లు 342, 307, 329/1, 329పై అధికారుల మౌనం ఎందుకుప్రభుత్వ భూములపై కన్నేసిన ల్యాండ్ గ్రాబర్లపై కేసులు ఎప్పుడు అరెస్టులు ఎప్పుడు"మమ్మల్ని అడిగేవారెవరు.. అడ్డుకునేవారెవరు?" అంటూ సాగుతున్న అక్రమాలపై చర్యలు ఎప్పుడుఈకుత్బుల్లాపూర్: భూ మోసం కేసులో మజర్ ఖాన్‌ను సూరారం పోలీసులు అరెస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఒక్క మజర్ ఖాన్ అరెస్ట్‌తోనే కుత్బుల్లాపూర్ ప్రాంతంలో జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న భూ అక్రమాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడుతుందా? ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన అధికారులు, పోలీసు, రెవెన్యూ యంత్రాంగం మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం లేదా? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.కుత్బుల్లాపూర్ పరిధిలోని సర్వే నంబర్లు 342, 307, 329/1, 329కు సంబంధించి భూములపై కొంతకాలంగా వివాదాలు, అక్రమ ఆక్రమణలు, భూ లావాదేవీలపై ఆరోపణలు వినిపిస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయన్న ఆరోపణలు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు సమగ్రంగా విచారణ జరపడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు.

**"మేము చెప్పిందే న్యాయం.. మేము చెప్పిందే ధర్మమా?"**

ప్రభుత్వ భూములను కాపాడాల్సిన వ్యవస్థలోనే కొందరు వ్యక్తులు తమ పలుకుబడితో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. "మమ్మల్ని అడిగేవారు ఎవరు? మాకు అడ్డొచ్చేది ఎవరు మేము చెప్పిందే న్యాయం.. మేము చెప్పిందే ధర్మం" అన్నట్టుగా కొందరు వ్యవహరిస్తున్నారనే విమర్శలు స్థానికుల నుంచి వస్తున్నాయి.

ప్రభుత్వ భూముల విషయంలో ఇలాంటి ఆరోపణలు నిజమైతే.. వాటిపై అధికారులు ఎందుకు సమగ్ర విచారణ చేపట్టడం లేదన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. అక్రమ ఆక్రమణలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులపై కేసులు ఎప్పుడు నమోదు చేస్తారు? వారిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారు? ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలు ఏమిటి? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**డ్రైవర్లుగా పనిచేసిన వారు..**

**వందల కోట్ల ఆస్తులు ఎలా సంపాదించారు**

కొంతమంది వ్యక్తులు గతంలో సాధారణ ఉద్యోగాలు, డ్రైవర్ వృత్తులు చేస్తూ ఉండేవారని.. ప్రస్తుతం కోట్లాది రూపాయల విలువైన ఆస్తులు, భూములు ఎలా సమకూర్చుకున్నారనే అంశంపై కూడా సమగ్ర విచారణ అవసరమని స్థానికులు కోరుతున్నారు.అదేవిధంగా విద్యార్హతలు, ఆర్థిక సామర్థ్యానికి సంబంధించి అనేక ప్రశ్నలు ఉన్నప్పటికీ కొందరు భారీ స్థాయిలో విద్యాసంస్థలు ఎలా ఏర్పాటు చేయగలిగారు? సాధారణంగా కూరగాయల వ్యాపారం చేసేవారిగా ఉన్న వ్యక్తులు కోట్లాది రూపాయల విలువైన ఫామ్‌హౌస్‌లు, భూములు ఎలా కొనుగోలు చేయగలిగారు? ఈ ఆస్తుల కొనుగోళ్లకు నిధులు ఎక్కడి నుంచి వచ్చాయి? అనే ప్రశ్నలు కూడా స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. అయితే ఇవన్నీ ఆరోపణలు మాత్రమేనని, సంబంధిత వ్యక్తుల ఆస్తులు, ఆదాయ వనరులు, భూ లావాదేవీలపై అధికారిక దర్యాప్తు జరిగితేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని స్థానికులు పేర్కొంటున్నారు.

**ప్రభుత్వ భూములు భవిష్యత్ తరాలకు మిగలాలంటే..**

ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ, పోలీసు, మున్సిపల్ తదితర సంబంధిత శాఖలపై ఉందని స్థానికులు గుర్తుచేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో అధికారులు విఫలమైతే భవిష్యత్ తరాలకు ప్రభుత్వ భూములు మిగిలే పరిస్థితి ఉండదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మజర్ ఖాన్‌పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసిన పోలీసులు.. ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అక్రమ భూ లావాదేవీలపై వస్తున్న ఆరోపణలపైనా ఇదే స్థాయిలో దృష్టి సారిస్తారా సర్వే నంబర్లు 342, 307, 329/1, 329పై సమగ్ర విచారణ ఎప్పుడుప్రభుత్వ భూములు ఆక్రమించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై కేసులు ఎప్పుడు
ప్రభుత్వ ఖజానాకు నష్టం జరిగిందా లేదా అనే దానిపై అధికారులు విచారణ జరిపిస్తారా
అక్రమాలకు పాల్పడినట్లు తేలితే వారిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారు?

**ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత ఎవరిది**

అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్ తరాలకు ప్రభుత్వ భూములు సురక్షితంగా ఉండాలంటే ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, అక్రమాలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు.

**. మజర్ ఖాన్ అరెస్ట్.. మరి ల్యాండ్ గ్రాబర్ల సంగతేంటి**

ఒక్క మజర్ ఖాన్‌పైనే కేసా? మిగతా భూ అక్రమాలపై చర్యలెప్పుడు ప్రభుత్వ భూములపై ల్యాండ్ గ్రాబర్ల కన్ను.. అధికారుల మౌనం ఎందుకు

**అడిగేవారెవరు".. కుత్బుల్లాపూర్‌లో భూ అక్రమాలపై ఎవరి అండ**

భూమి కబ్జా.. కోట్లు సంపాదన.. అధికారుల మౌనం ఎందుకు
342, 307, 329/1, 329.. ఈ సర్వే నంబర్ల వెనుక కథేంటి



ప్రభుత్వ భూమి కాజేస్తే కేసులెప్పుడు? అరెస్టులెప్పుడు
మజర్ ఖాన్ అరెస్ట్‌తో భూ మాఫియాకు చెక్ పడుతుందా

**డ్రైవర్‌గా మొదలు.. కోట్ల ఆస్తులకు**

**ఎదుగుదల! డబ్బు ఎక్కడిది**

కూరగాయల వ్యాపారం నుంచి ఫామ్‌హౌస్‌ల దాకా.. ఆస్తులు ఎలా పెరిగాయి ఏబీసీడీ రాని వారికి విద్యాసంస్థల సామ్రాజ్యం ఎలా ప్రభుత్వ భూములకు రక్షణ ఎవరిది? ల్యాండ్ గ్రాబర్లకు అడ్డుకట్ట ఎప్పుడు భూ మోసగాళ్లపై పోలీసుల ఉక్కుపాదం.. మరి కబ్జాదారులపై చర్యలెప్పుడుప్రభుత్వ ఖజానాకు గండి.. అధికారుల కళ్లకు కనిపించదా కబ్జా ఆరోపణలు.. కోట్ల ఆస్తులు.. అధికారుల దర్యాప్తు ఎప్పుడు "మేము చెప్పిందే న్యాయం".. కుత్బుల్లాపూర్‌లో ల్యాండ్ గ్రాబర్ల దాదాగిరిభూములపై పంజా.. ప్రభుత్వ స్థలాలపై కన్ను.. చూస్తూ ఊరుకుంటారా కుత్బుల్లాపూర్ భూములకు కాపలా ఎవరు? కబ్జాదారులకు కొమ్ముకాస్తున్నదెవరు మజర్ ఖాన్‌కు జైలు.. మరి మిగతా భూ అక్రమార్కుల సంగతేంటి
ప్రభుత్వ భూమి రక్షణలో విఫలమవుతున్నారా? అధికారులకు స్థానికుల సూటి ప్రశ్నలు!

**342, 307, 329/1, 329 సర్వే నంబర్లపై ఆరోపణలు..**

**అధికారుల మౌనం ఎందుకు**

ప్రభుత్వ భూములను కాపాడేది ఎవరు? భూ అక్రమార్కులపై కేసులు, అరెస్టులు ఎప్పుడు

## రూ.1.12 కోట్లతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**

**ప్రజల అవసరాలే ప్రథమ లక్ష్యం.. అభివృద్ధే మా ప్రాధాన్యం**

**తెలుగు జ్యోతి న్యూస్ గాజులరామారం: ఆగస్టు 29**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం 277 డివిజన్ పరిధిలోని పెద్దమ్మ నగర్‌లో సుమారు రూ.1.12 కోట్ల నిధులతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెద్దమ్మ నగర్ బస్తీలో గత 12 ఏళ్లుగా ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు.ఇప్పటికే బస్తీలో త్రాగునీటి సౌకర్యం, భూగర్భ డ్రైనేజీ వంటి సమస్యలను పరిష్కరించామని, తాజాగా సీసీ రోడ్డు పనులను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లోనూ పెద్దమ్మ నగర్ బస్తీ అభివృద్ధికి తన సహాయ సహకారాలు కొనసాగుతాయని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా చేపడుతున్నామని పేర్కొన్నారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి ప్రాథమిక సమస్యలకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.

**కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు**

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పెద్దమ్మ నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దండుగుల నవీన్, ఉపాధ్యక్షులు దస్తగిరి ఖాన్, మనోహర్, ప్రధాన కార్యదర్శి రమేష్, సంయుక్త కార్యదర్శి జి.ఎస్. శ్రీనివాస్, కోశాధికారి ఎం.డి. ఆరిఫ్, కె.రాము, ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఎస్. గోపాల్, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు విజయరామ్ రెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, ఇబ్రహీం ఖాన్, తెలంగాణ సాయి, సాయిబాబా, నాగేష్, సుంకరి చందు, ఇమ్రాన్ బేగ్, చెట్ల వెంకటేష్, మూసాఖాన్, బోయిని మహేష్, చిన్న చౌదరి, బాబీ చౌదరి, ప్రసాద్, శ్రావణ్, అరుణ్, రాములు గౌడ్, శివా నాయక్, సమ్మయ్య యాదవ్, ఆసిఫ్, హమీద్ తదితరులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## జిన్నారంలో ఘనంగా పోచమ్మ తల్లి ప్రతిష్ట మహోత్సవాలు.



**హాజరైన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు ,( సి జి ఆర్) ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**

**తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 29 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**

సంగారెడ్డి జిల్లా ,పటాన్చెరు నియోజకవర్గంలోని జిన్నారం మున్సిపల్ కేంద్రంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన ప్రతిష్ట మహోత్సవంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ,సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతూ ప్రజల జీవితాల్లో ఆనందం వెల్లి విరియాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.పోచమ్మ తల్లి ప్రతిష్ట మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహనను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## 22ఏ కోసం పోరుబాట

**హైదరాబాద్ :** తెలంగాణలో ప్రజా సమస్యలపై నిరంతరం గళమెత్తుతూ పార్టీని బలోపేతం చేసుకునే దిశగా బీజేపీ ముందుకు సాగుతోంది. ఇటీవల విద్యార్థుల ఫీజు బకాయిల చెల్లింపును డిమాండ్ చేస్తూ విజయవంతంగా దీక్ష నిర్వహించిన బీజేపీ నాయకత్వం... తాజాగా రాష్ట్ర ప్రభుత్వ విధివిధానాలకు వ్యతిరేకంగా మరో రెండు ప్రధాన పోరాటాలకు సన్నద్ధమవుతోంఈ క్రమంలో నిషేధిత 22ఏ జాబితాలో చేర్చిన భూముల వ్యవహారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి బాధితులకు అండగా నిలిచేందుకు వచ్చే నెల (సెప్టెంబర్) 5, 6 తేదీల్లో బీజేపీ నేతలు భారీ దీక్ష చేపడుతున్నారు. ఈ దీక్షా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై చర్చించేందుకు ఈరోజు నిర్వహించిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు నేతృత్వంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

## వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే కేపీ వివేకానంద





**తెలుగు జ్యోతి ఆగస్టు 29గాజులరామారం:**

మహదేవపురం కాంగ్రెస్ నాయకుడు దంపనబోయిన శ్రీనివాస్ గారి కుమార్తె వివాహ వేడుకకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద నూతన వధూవరులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, కలకాలం ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులకు ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొని నూతన

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం హోరెత్తిన "టిడబ్ల్యూజేఎఫ్" పాదయాత్ర...







బోనకల్ లో ఘన స్వాగతం పలికిన ప్రెస్ క్లబ్ సభ్యులు...
అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల సంపూర్ణ సంఘీభావం...
తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత.. దివంగత జర్నలిస్ట్ సత్యానందం కుటుంబానికి పరామర్శ....

బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 29 తెలుగు జ్యోతి ప్రతినిధి;

జర్నలిస్టుల చిరకాల స్వప్నమైన సొంతింటి స్థలాల సాధన కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ చేపట్టిన మహా పాదయాత్ర శనివారం బోనకల్ మండల కేంద్రంలో అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో కొనసాగింది. టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఖదీర్, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డిల సమర్థవంతమైన నాయకత్వంలో సాగుతున్న ఈ పాదయాత్ర, శనివారం ఎర్రుపాలెం నుంచి మధిర మీదుగా బోనకల్ పట్టణానికి చేరుకోగా స్థానిక ప్రెస్ క్లబ్ సభ్యులు, జర్నలిస్టులు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు.

**అడుగడుగునా ప్రజా సంఘాల సంఘీభావ**

అనంతరం బోనకల్ వేబ్రిడ్జి కేంద్రం నుంచి ప్రారంభమైన పాదయాత్ర ప్రధాన వీధుల గుండా సినిమా హాల్ సెంటర్ వరకు అట్టహాసంగా సాగింది. అక్కడ ఉన్న బాబు జగజ్జీవన్ రావ్ విగ్రహానికి యూనియన్ నాయకులు, స్థానిక జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల న్యాయమైన పోరాటానికి బిఆర్ఎస్, బిజెపి, టిడిపి, సిపిఎం, సిపిఐ, ఎమ్మార్పీఎస్ తదితర ప్రధాన రాజకీయ పార్టీల నాయకులతో పాటు పలు ప్రజా సంఘాల ప్రతినిధులు నేరుగా పాల్గొని తమ సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించారు.

**తహసీల్దార్‌కు వినతిపత్రం..**

అక్కడి నుంచి జర్నలిస్టులు భారీ ర్యాలీగా ప్రధాన రహదారి మీదుగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకు న్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు, ఇతర పెండింగ్ సమస్యలతో కూడిన సమగ్ర వినతిపత్రాన్ని తహసీల్దార్ సిహెచ్ సుధాకర్‌కు అందజేశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు దక్కేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

**దివంగత జర్నలిస్ట్ మందా సత్యానందం కుటుంబానికి పరామర్శ...**

అనంతరం, ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన జర్నలిస్ట్ మందా సత్యానందం నివాసానికి టిడబ్ల్యూజేఎఫ్ బృందం వెళ్లి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించింది. వారి కుటుంబాన్ని పరామర్శించి యూనియన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అంతేకాకుండా, ప్రభుత్వం నుంచి అందవలసిన పరిహారం మరియు అధికారిక సహాయాన్ని త్వరలోనే అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.బోనకల్‌లో కార్యక్రమాలు ముగించుకున్న అనంతరం, పాదయాత్ర ముగింపు సభను నిర్వహించేందుకు యాత్ర అక్కడి నుంచి చింతకాని వైపు పురోగమించింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, యూనియన్ వివిధ హోదాల్లోని ప్రతినిధులతో పాటు బోనకల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి, జర్నలిస్టులు బాజీ షరీఫ్, వై. గౌతమ్, షేక్ బడే, మాగి ముఖేష్, నాగటి రాజశేఖర్, షేక్ మధార్ సాహెబ్, తగరం రమేష్, తెల్లబోయిన సుమన్ తదితర జర్నలిస్టులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన డివిజన్ అధ్యక్షుడు జాజిరావు శ్రీనివాస్ కి ఘన సన్మానం..




తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి ఆగష్టు 29:

మక్త మహబూబ్‌పేట్ 241వ డివిజన్‌కు నూతన అధ్యక్షుడిగా జాజిరావు శ్రీనివాస్ నియమితులైన సందర్భంగా మసీద్‌బండ బీజేపీ కార్యాలయంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్యే అభ్యర్థి మారబోయిన రవికుమార్ యాదవ్ నూతన డివిజన్ అధ్యక్షుడు జాజి రావు శ్రీనివాస్ ని శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ 241వ డివిజన్‌లో పార్టీని మరింత బలోపేతం చేస్తూ కార్యకర్తలను సమన్వయం చేసుకుని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని నూతన అధ్యక్షుడిని కోరారు. పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసి డివిజన్‌లో బీజేపీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండె గణేష్ ముదిరాజ్, రాజేష్ గౌడ్ , శివారెడ్డి , కుమారస్వామి , కొంచె బాబు , రామకృష్ణ , రాము, నవీన్ , శ్రీధర్ , తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో ఇక కాంగ్రెస్ కు తప్ప మరో పార్టీకి అవకాశం ఉండదు.





సంగారెడ్డిలో రానున్న పదేళ్లపాటు ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారి గెలుస్తారు.

తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 29 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సంగారెడ్డి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు సమావేశంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు మాట్లాడిన విషయాలు. సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి తప్ప మరో పార్టీకి అవకాశం ఇవ్వకుండా కష్టపడతాను అని తెలియజేసిన తూర్పు జగ్గారెడ్డి. నేను ఫోటోలో ఉంటే గెలుపు కోసం నేను కసిగా పనిచేయను కానీ మా పార్టీ అభ్యర్థి గెలుపు కోసం నేను కసిగా పనిచేస్తాను.

**అపోజిషన్ పార్టీ ఎన్ని వివాహాలు చేసినా రాజకీయంగా తిప్పి కొడతా.**

ఎవరని డైలాగులు కొట్టిన.. ప్రత్యర్థి సర్వం వడ్డీ నా నేను గీసిన డిజైన్ ముందు అపోజిట్ అపోజిషన్ వాళ్ళు పనికిరావు.. డబ్బులు ఉంటేనే రాజకీయాల్లో గెలుస్తానని అనుకోవడం బ్రహ్మ.. నేను కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్ గా, ఆ తర్వాత మూడుసార్లు ఎమ్మెల్యేగా డబ్బులు లేకుండా గెలిచాను.

**మామూలు టైం లో ఆపదని వస్తే రాజకీయాలకు అతీతంగా ఆర్థికంగా సహాయం చేశాను.**

రాజకీయాల్లో ఒకసారి డబ్బులు పనిచేస్తా.. కానీ అన్నిసార్లు పనిచేయవు. అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు జగ్గారెడ్డి తెలియజేశారు. ఈరోజు సంగారెడ్డిలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సమావేశంలో మాట్లాడుతూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు జగ్గారెడ్డి ఈ విధంగా నాయకులు కార్యకర్తలు సమక్షంలో మాట్లాడారు.

## 22/ఏ జాబితా నుంచి భూముల తొలగింపుపై హన్మంత్ రెడ్డికి కాలనీవాసుల కృతజ్ఞతలు



సర్వే నంబర్ల తొలగింపుతో వెంకట్రాయ్ నగర్, సాయి కాలనీ వాసులకు ఊరట

తెలుగు జ్యోతి న్యూస్ బాచుపల్లి: ఆగస్టు 29

నిజాంపేట్: నిజాంపేట్ గ్రామ పరిధిలోని పలు భూములను 22/ఏ (ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ) జాబితా నుంచి తొలగించేలా కృషి చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, నివాసితులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.గత కొంతకాలంగా 22/ఏ నిషేధిత జాబితాలో భూములు ఉండటంతో వెంకట్రాయ్ నగర్, +ూచీ/+ూూ, సాయి కాలనీ, బాలాజీ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో సర్వే నంబర్లు 233/4, 233/10, 233/11, 233/12తో పాటు వాటి పరిధిలోని ఇతర భూములను 22/ఏ జాబితా నుంచి మినహాయించేలా చర్యలు తీసుకోవడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ నిర్ణయం వల్ల తమ భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కారమై, భవిష్యత్తులో రిజిస్ట్రేషన్లు, ఇతర లావాదేవీల విషయంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగుతాయని కాలనీవాసులు ఆశాభావం వ్యక్తం చేశారు. తమ సమస్యను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన హన్మంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: హన్మంత్ రెడ్డి**

ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటికి పరిష్కారం లభించేలా అధికారులతో సమన్వయం చేసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

**పాల్గొన్న నాయకులు**

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మురళి, డీసీసీ జనరల్ సెక్రటరీ మౌళేశ్వర్ రావు, సర్కిల్ అధ్యక్షులు ఇందిరా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సత్యప్రసాద్, శ్రీదేవి, పలు కాలనీ అసోసియేషన్ల నాయకులు, ప్రతినిధులు, నివాసితులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ కాంగ్రెస్‌లో భగ్గుమన్న విభేదాలు

### డీసీసీ అధ్యక్షుడిపై బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్ తిరుగుబాటు!

**అదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి రచ్చకెక్కాయి. జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు నరేష్ జాదవ్ తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్ తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. పార్టీలో తనకు తగిన గుర్తింపు, విలువ ఇవ్వడం లేదని, నరేష్ జాదవ్ ప్రతి విషయంలోనూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ పార్టీ నేతలను విస్మరిస్తున్నారని ఆరోపిస్తూ ఆయన అధిష్ఠానం వద్ద తేల్చుకునేందుకు సిద్ధమయ్యారు.?శనివారం ఉదయం ఆడే గజేందర్ తన అనుచరులు, పార్టీ ముఖ్య కార్యకర్తలతో కలిసి భారీ కాన్వాయ్‌తో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. అక్కడ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను నేరుగా కలిసి జిల్లాలో జరుగుతున్న పరిణామాలపై ఫిర్యాదు చేయనున్నారు. ముఖ్యంగా ఇటీవల ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ పీఏసీ కమిటీలో తనకు ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వకపోవడంపై గజేందర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. దీనికితోడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ల ఎంపిక ప్రక్రియలో బోథ్ నియోజకవర్గానికి చెందిన ఆశావహుల పేర్లను పక్కనబెట్టి, డీసీసీ అధ్యక్షుడు తన ఇష్టానుసారంగా వ్యవహరించారని ఆయన వర్గం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.జిల్లా అధ్యక్షుడి వ్యవహారశైలి వల్ల పార్టీలో అంతర్గత కుమ్ములాటలు పెరిగిపోతున్నాయని, క్షేత్రస్థాయిలో పనిచేసే నాయకులకు అన్యాయం జరుగుతోందని ఆడే గజేందర్ అనుచరులు ఆరోపిస్తున్నారు. పార్టీ ప్రతిష్టను కాపాడటంతోపాటు సంస్థాగతంగా బలోపేతం చేయాలంటే తక్షణమే జిల్లా అధ్యక్షుడిని మార్చాలని, పార్టీని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లే నేతకు జిల్లా పగ్గాలు అప్పగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. బోథ్ నియోజకవర్గ నేతల ఈ పర్యటన ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీనిపై కాంగ్రెస్ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

## మియాపూర్ డివిజన్ లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల మధ్యకు మరో అడుగు.. అట్టేపల్లి రామప్రభు..



తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి ఆగష్టు 29:

శనివారం రోజు శేరిలింగంపల్లినియోజకవర్గం, మియాపూర్ డివిజన్ పరిధిలోని పెబ్బల్స్ బే అపార్ట్మెంట్ ను సందర్శించిన అట్టేపల్లి రామప్రభు పెబ్బల్స్ బే అపార్ట్‌మెంట్ వాసులతో ఆత్మీయంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న ప్రజా సమస్యలు, మౌలిక వసతులు, మురుగు నీటి కాలుష్యం తో చెరువు కలుషితం అయిపోయి విపరీతంగా దోమల బెడద లాంటి సమస్యల పరిష్కారం, చెరువు సుందరీకరణ,అభివృద్ధి అంశాలపై అపార్ట్‌మెంట్ వాసులతో నేరుగా చర్చించి, వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ప్రజల సమస్యలను కార్యాలయాలకే పరిమితం చేయకుండా ప్రజల వద్దకే వెళ్లి తెలుసుకుని, పరిష్కారం కోసం బాధ్యతగా ముందుకు సాగడమే మా విధానం అని రామప్రభు తెలియజేశారు. ప్రజల గొంతుక గా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మియాపూర్ అభివృద్ధి కోసం నిరంతర కృషి చేస్తామని త్తటలిపారు. ఈ కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ వాసులు మందేపూడి వెంకటేశ్వర్లు, మొవ్వ కృష్ణ ప్రసాద్, కాకర్ల మధు, చావ రాధాకృష్ణ, చందన నరేంద్ర, సురేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే ఏ ఆర్ పి టీమ్ సభ్యులు అడప అజయ్, అట్టేపల్లి ప్రశాంత్, కడారి రాజు, ఎం. సాయి గౌడ్, కె. శ్రీను, టి. ప్రదీప్, శేఖర్ ముదిరాజ్, పి. వెంకటస్వామి, సత్యం, పవన్ చక్రవర్తి, ఎన్. చంద్రశేఖర్, పింటు కుమార్, నాని, శివ తదితరులు పాల్గొన్నారు.

## బై నెంబర్ల అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడండి ..





జనం కోసం డిమాండ్..

తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి ఆగష్టు 29:

సర్వే నెం. 151, దీప్తిశ్రీనగర్, హఫీజ్ పేట సర్కారీ శిఖంలో బై నెంబర్లతో నిర్మిస్తున్న భవనాన్ని ప్రభుత్వ భూమిగా సూచిస్తూ హెచ్చరిక బోర్డును పెట్టి కఠిన నిర్ణయాన్ని తీసుకున్న శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ కం తహసీల్దార్ మహిపాల్ రెడ్డి. ఈ ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటున్నామని, ఎటువంటి ఉల్లంఘనలకు పాల్పడినా, నిర్మాణాలు కొనసాగించినా, తెలంగాణ భూఆక్రమణ చట్టం 1905 ప్రకారం న్యాయపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తహసీల్దార్ నిర్మాణం చేస్తున్న బహుళ అంతస్తులకు కట్టిన బ్యానర్ లో స్పష్టం చేశారు. జనం కోసం డిమాండ్నిర్మాణాన్ని తొలగించి 1202o374 గజాల పూర్తి చెరువు సర్కారీ శిఖం స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు కబ్జాదారులతో దోబూచులాడడం మానుకోవాలని ఆయన హెచ్చరించారు.

# 70 ఏళ్ల వయసున్న రాంరెడ్డి మొదటి నుంచి కాంగ్రెస్ అందుకే ఆయనకు కూడా ఒక సంవత్సరం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి.



50. సంవత్సరాలుగా పిలిచి పదవి ఇస్తానని...





**మరో సంవత్సరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు అశోక్ రెడ్డికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇస్తానన్న జగ్గారెడ్డి.**

**ఏళ్ల నుండి కాంగ్రెస్లో ఉంటున్న ఎవరికైనా పదవులు రాకుండా మిస్ అయితే వచ్చే శనివారం మీటింగ్లో మీ పేర్లు నాకు ఇవ్వండి.**

తెలుగు జ్యోతి దినపత్రిక 29 ఆగస్టు సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

ప్రజాసేవలో ఫుల్ టైం ఉంటూ రాజకీయంగా ఎదగాలనుకునే వారికే మండల ,పట్టణ కాంగ్రెస్ కమిటీలో పదవులు ఇవ్వండని సూచించిన జగ్గారెడ్డి.
మొదటినుంచి కష్టపడిన సామాన్య కార్యకర్తలు ప్రతి ఒక్కరికి చైర్మన్లుగా, వైస్ చైర్మన్ లు గా, జడ్పిటిసిలుగా, ఎంపీటీసీలుగా, ప్రజా ప్రతినిధులుగా అవకాశం ఇచ్చాను. సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పార్టీ నాయకులపై జగ్గారెడ్డి ఫైర్. సంగారెడ్డి, కంది, సదాశివపేట, కొండాపూర్ మండలాల పార్టీ కమిటీలు ప్రకటిస్తున్న సమయంలో లిస్టులో పేరు ఉన్న నాయకులు గైర్హాజరు.
పార్టీ నాయకులు మీటింగ్ కు హాజరు కాకపోవడం పై జగ్గారెడ్డి ఆగ్రహం.
**పిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కామెంట్స్.**

రెండు రోజుల్లో నా కొడుకు ఎంగేజ్మెంట్ ఉన్నా ఈరోజు 11.00, గంటలకే సంగారెడ్డి వచ్చాను. ఇంట్లో శుభకార్యం ఉంటే అందరూ ఏర్పాట్లలో ఉంటారు కానీ నేను సంగారెడ్డి లో ఉన్నాను. నాకు రాజకీయం అంటే షోకు, ప్రజలకు సేవ చేయాలనే తపన ఉంది కాబట్టి ఇలా ఉన్నాను. రాజకీయాలంటే సోకు, దిల్ , ఆసక్తి ఉన్నవారిని మాత్రమే మండల కమిటీల్లోకి తీసుకోండి.

**ఇంట్లో కూర్చుని రాజకీయాలు చేసే వారిని తీసుకోవద్దని తెలియజేసిన జగ్గారెడ్డి.**

మీటింగ్ కు రాని వారిని కమిటీ నుంచి వెంటనే తొలగించి, మీటింగ్ కు వచ్చిన వారి పేర్లు చేర్చండి, అనీ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ లా కు జగ్గారెడ్డి ఆదేశం ఇచ్చారు. పబ్లిక్ లో ఉండి పేరు తెచ్చుకోవాలి, సొంత పని ఉన్నవారిని తీసుకోకండి. ప్రజలకు సేవ చేయాలి అనే షోకు రాజకీయాలంటే దిల్, ఆసక్తి ఉంటేనే కమిటీలోకి తీసుకోవాలని జగ్గారెడ్డి కోరినారు.
డబ్బులు ఉంటేనే రాజకీయాలు చేయొచ్చు అనే విషయంలో వాస్తవం లేదన్నారు. నేను డబ్బులు లేకుండానే కౌన్సిలర్ గా, మున్సిపల్ చైర్మన్ గా,ఎమ్మెల్యేగా గెలిచానని తెలియజేసిన జగ్గారెడ్డి.

ప్రజల్లో ఉంటూ ఫుల్ టైం ఉంటూ రాజకీయంగా ఎదగాలని ఆసక్తి ఉన్నవారిని కమిటీలోకి తీసుకోండి అని తెలియజేశారు. ప్రజల్లో ఉంటూ ఫుల్ టైం ఉంటూ రాజకీయంగా ఎదగాలని ఆసక్తిగా ఉన్నవారికి కమిటీలో తీసుకోండి అని తెలియజేశారు. కలివేముల రామ్ రెడ్డి, సీనియర్ నాయకుడు రామ్ రెడ్డిని మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రకటించిన జగ్గారెడ్డి..ఏళ్ల నుండి కాంగ్రెస్ లో ఉన్న కార్యకర్తలకు గుర్తింపు ఉండాలి అన్నారు. నాకంటే ముందు నుండి కాంగ్రెస్ లో ఉన్న 70 ఏళ్ల కాంగ్రెస్ నాయకుడు రామ్ రెడ్డి నీ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రకటిస్తున్న అన్నారు. నేను ఇంకా 20 ఏళ్లు రాజకీయాల్లో ఉంటాను అని తెలియజేసిన జగ్గారెడ్డి.

**ఇక సంగారెడ్డిలో వేరే ఎవరిని అడుగు పెట్టనివ్వను.**

సంగారెడ్డి నియోజకవర్గంలో జగ్గారెడ్డికి మర్యాద ఇచ్చి నా మాట వినేవారు 50వేల మంది ఉంటారు అన్నారు. పండుగలు ,పబ్బాలు, చేస్తారని ఒకరు, సహాయం చేస్తారని ఒకరు, సంగారెడ్డిని అభివృద్ధి చేస్తారని కొందరు, ఏదో విధంగా నన్ను అభిమానించేవారు సంగారెడ్డి నియోజకవర్గంలో ఉంటారు అన్నారు.

# ప్యారాషూట్ నాయకులు" అనే విమర్శలు మానండి.. ముందు మీ రాజకీయ చరిత్రను ప్రజల ముందు పెట్టండి

**బీఆర్ఎస్ నాయకులకు కూకట్‌పల్లి కాంగ్రెస్ యువ నాయకుడు గాదె శివ సవాల్**

కూకట్‌పల్లి, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి) :

కూకట్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ని "ప్యారాషూట్ నాయకుడు" అంటూ విమర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు ముందుగా ఆత్మవిమర్శ చేసుకోవాలని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ అన్నారు. ప్రజాస్వామ్యంలో ఒక వ్యక్తి ఎక్కడ పుట్టాడు అనేది కాకుండా, ప్రజల కోసం ఏమి చేశాడు? ప్రజల సమస్యలపై ఎంతగా పోరాడాడు? ప్రజలకు ఎంత అందుబాటులో ఉన్నాడు? అనేదే ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలో ఒక వ్యక్తి తాను పుట్టిన నియోజకవర్గంలోనే రాజకీయంగా పోటీ చేయాలని ఎక్కడా లేదని గుర్తు చేశారు. ప్యారాషూట్ నాయకుడు అంటే ఎవరు?" అనే ప్రశ్నకు ముందుగా బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలని గాదె శివ డిమాండ్ చేశారు. కేసీఆర్ కుటుంబ రాజకీయ ప్రయాణం, కేటీఆర్ రాజకీయ ప్రవేశం, అలాగే కూకట్‌పల్లి రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నామని చెప్పుకునే బీఆర్ఎస్ నాయకుల రాజకీయ నేపథ్యాలను కూడా ప్రజల ముందు చర్చకు తీసుకురావాలని అన్నారు. మీ నాయకుల రాజకీయ నేపథ్యాలను ఒకలా, ఇతర పార్టీల నాయకుల నేపథ్యాలను మరోలా చూడటం ఏ రాజకీయ న్యాయం" అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ కేసీఆర్ కుటుంబ ప్రయాణం గురించి మాట్లాడండి. బీహార్ వాళ్ళు కదా పారాషూట్ నాయకుడు అందామా కేటీఆర్ విద్యాభ్యాసం ఎక్కడ జరిగింది, రాజకీయ ప్రవేశం ఎట్లా జరిగింది. టీడీపీ సపోర్ట్ తో కాదా పారాషూట్ నాయకుడు అందామా కూకట్ రాజకీయం మొత్తం తన చేతిలో నడుపుతున్నానని చెప్పుకుంటున్న కోఆర్డినెటర్ సతీష్ అరోరా నేపథ్యం గురించి మాట్లాడండి. ఆంధ్రా కాదా పారాషూట్ నాయకుడు అందామా?అని ప్రశ్నించారు.బండి రమేష్ ని "ప్యారాషూట్ నాయకుడు" అని విమర్శించే ముందు ఆయన కూకట్‌పల్లి ప్రజల కోసం చేసిన కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై చేసిన పోరాటాలు, అందుబాటులో ఉన్న తీరు గురించి మాట్లాడాలని సూచించారు.

**బహిరంగ చర్చకు సిద్ధమా?**

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని బహిరంగ చర్చకు రావాలని బండి రమేష్ సవాల్ చేస్తున్న నేపథ్యంలో, ఆ సవాల్‌ను స్వీకరించి మీడియా మిత్రుల సమక్షంలో బహిరంగ చర్చకు రావాలని గాదె శివ కోరారు. గతంలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి ఏం జరిగింది ఎన్ని రేషన్ కార్డులు ఇచ్చారు ప్రజలకు ఏం చేశారు ఇప్పటి వరకు ఏం జరిగింది ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తోంది ప్రజలకు ఎవరు అండగా నిలుస్తున్నారు" వంటి ప్రతి అంశంపై ఆధారాలతో చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.వ్యక్తిగత విమర్శలు చేయడం రాజకీయం కాదని, ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం ప్రజాసేవ కాదని అన్నారు. రాజకీయాలు మాట్లాడండి..



వాస్తవాలు మాట్లాడండి. ఆరోపణలు కాదు... ఆధారాలు కావాలి. మాటలు కాదు చేసిన పనుల లెక్క కావాలి. వ్యక్తిగత విమర్శలు కాదు ప్రజా సమస్యలపై చర్చ కావాలి." అని గాదె శివ స్పష్టం చేశారు. బహిరంగ చర్చకు వస్తే గత పాలనలో జరిగిన విషయాలు, ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు, కూకట్‌పల్లి అభివృద్ధి, ప్రజా సమస్యలపై పూర్తి ఆధారాలతో మాట్లాడుదామని ఆయన అన్నారు.ఎందుకు భయపడుతున్నారు రండి.. మీడియా ముందు బహిరంగ చర్చ పెట్టండి. వాస్తవాలు ప్రజలే నిర్ణయిస్తారు." అని బీఆర్ఎస్ నాయకులకు గాదె శివ సవాల్ విసిరారు.

# నీట్ పీజీ-2026 పరీక్షలకు జిల్లాలో 4 కేంద్రాల్లో పటిష్ట భద్రతా చర్యలు.

**పల్లె నిద్ర కార్యక్రమంతో ప్రతి గ్రామాన్ని సందర్శించాలి...**
**పెండింగ్ ప్రాపర్టీ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి..**
**జిల్లా ఎస్పీ శ్రీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఐ.పి.ఎస్...**

తెలుగు జ్యోతి న్యూస్ శ్రీకాకుళం:

ఆదివారం ఉదయం జరగనున్న నీట్ పీజీ-2026 పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఐ.పి.ఎస్. పోలీసు అధికారులను ఆదేశించారు.ఈ మేరకు శనివారం సాయంత్రం జిల్లా పోలీసు కార్యాలయం నుంచి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా నీట్ పీజీ-2026 పరీక్షల భద్రత, పల్లె నిద్ర కార్యక్రమం, పెండింగ్ ప్రాపర్టీ కేసుల దర్యాప్తు తదితర అంశాలపై పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. నీట్ పీజీ-2026 పరీక్షల భద్రతః గతంలో కేటాయించిన ఎచ్చెర్ల మండలం చిలకపాలెం జంక్షన్లోని శివాని కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, నరసన్నపేట మారుతీనగర్-2లోని కోర్ టెక్నాలజీస్,మూడు పరీక్షా కేంద్రాలతో పాటు కొత్తగా టెక్కలిలోని ఆదిత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ను పరీక్షా కేంద్రంగా చేర్చడంతో జిల్లాలో మొత్తం 4 పరీక్ష కేంద్రాలు వద్ద పటిష్టమైన



పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పరీక్ష కేంద్రాల వద్ద అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్షలకు అనుమతించాలని, 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు జిరాక్స్, ఇంటర్నెట్ కేంద్రాలను మూసివేయాలని సూచించారు.కేంద్రాల వద్ద సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి, అవసరమైన ప్రాంతాల్లో డ్రోన్ సర్వైలెన్స్ ద్వారా నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తగు సిబ్బందితో చర్యలు చేపట్టాలని తెలిపారు. పల్లె నిద్ర కార్యక్రమం: :పోలీసు అధికారులు, సిబ్బంది పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రజలతో మమేకం కావాలని ఎస్పీ సూచించారు. రానున్న ఎన్నికలు దృష్ట్యా గ్రామాల్లో శాంతిభద్రతల పరిస్థితిని తెలుసుకోవడంతో పాటు ప్రజల సమస్యలను గుర్తించి, అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ ప్రాపర్టీ కేసుల దర్యాప్తు :దర్యాప్తులో పెండింగ్లో ఉన్న ప్రాపర్టీ కేసులను వేగవంతంగా పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. నేర స్థలాల్లో లభించే భౌతిక, సాంకేతిక ఆధారాలను శాస్త్రీయంగా విశ్లేషించి, వాటి ఆధారంగా కేసులను త్వరితగతిన ఛేదించాలని సూచించారు.

## పెంజర్ల ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి



షాద్ నగర్ ప్రతినిధి ఆగస్టు 29 (తెలుగు జ్యోతి):

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరూ ఒకే స్థాయిలో విద్యలో రాణించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి సూచించారు. శనివారం కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ తరగతి గదులను పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించారు. రెండు, మూడు తరగతులకు చెందిన కొంతమంది విద్యార్థులు చదువులో వెనుకబడి ఉన్నట్లు గుర్తించారు. వారిపై ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైన అదనపు బోధన అందించి విద్యార్థులందరూ సమాన స్థాయిలో చదివేలా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ప్రభుత్వం విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తోందని కిరణ్మయి తెలిపారు. విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజనం సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని సూచించారు.
గ్రామంలో పలు ప్రాంతాల పరిశీలన అనంతరం పెంజర్ల గ్రామపంచాయతీ ఆవరణలోని క్రీడా ప్రాంగణం, పల్లె ప్రగతివనం, మొక్కల పెంపకం కార్యక్రమాలు, నర్సరీ, అంగన్వాడీ కేంద్రం తదితర ప్రాంతాలను అడిషనల్ కలెక్టర్ పరిశీలించారు. ఆయా కార్యక్రమాల నిర్వహణ, సౌకర్యాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రలో జగన్, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ స్థానం మార్చాలి

**పోలీస్ సిబ్బంది, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని శంషాబాద్ లేదా తుక్కుగూడకు తరలించాలని విజ్ఞప్తి**

హైదరాబాద్, ఆగస్టు 29:వి. వెంకట చారి, తెలుగు జ్యోతి న్యూస్

ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ఏర్పాటు నేపథ్యంలో పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఉన్నతాధికారులు, ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని పోలీస్ సిబ్బంది కోరుతున్నారు. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిని ఇబ్రహీంపట్నం నుంచి మహేశ్వరం, షాద్‌నగర్, చేవెళ్ల, శంకర్‌పల్లి తదితర ప్రాంతాల వరకు ఏర్పాటు చేసిన నేపథ్యంలో, ప్రస్తుతం కమిషనరేట్ కార్యాలయాన్ని ఇబ్రహీంపట్నంలోని ఆక్టోపస్ క్యాంపస్‌లో ఏర్పాటు చేయడంతో సిబ్బంది రాకపోకలకు రవాణా సమస్యలు ఎదురవుతున్నాయని చెబుతున్నారు.కమిషనరేట్ విభజన సమయంలో సిబ్బందిని వారి సీనియారిటీ, స్థానిక ప్రాంతం, నివాస ప్రాంతం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా సైబరాబాద్, మల్కాజ్‌గిరి కమిషనరేట్ల నుంచి విభజించి ఫ్యూచర్ సిటీ కమిషనరేట్‌కు కేటాయించడంతో కొంతమంది సిబ్బందికి విధులకు హాజరయ్యేందుకు, తిరిగి ఇళ్లకు చేరేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలుస్తోంది.ఫ్యూచర్ సిటీ పరిధిలో షాద్‌నగర్, చేవెళ్ల, శంకర్‌పల్లి ప్రాంతాల్లో బందోబస్తు, లా అండ్ ఆర్డర్, వీఐపీ డ్యూటీలు, ఎమర్జెన్సీ డ్యూటీలు తదితర బాధ్యతలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో, కమిషనరేట్ కార్యాలయం ఇబ్రహీంపట్నంలో ఉండటం వల్ల ఆయా ప్రాంతాలకు చేరుకోవడానికి ఎక్కువ సమయం పడుతుందని సిబ్బంది అభిప్రాయపడుతున్నారు.అదేవిధంగా ప్రిజనర్ ఎస్కార్ట్ డ్యూటీలు, అత్యవసర బందోబస్తులు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు, సిబ్బంది రాకపోకలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటే శంషాబాద్ లేదా తుక్కుగూడ ప్రాంతంలో కమిషనరేట్ కార్యాలయం ఏర్పాటు చేయడం అన్ని విధాలుగా అనుకూలంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఫ్యూచర్ సిటీ కమిషనరేట్‌లో పనిచేస్తున్న అనేక మంది పోలీస్ సిబ్బంది షాద్‌నగర్, చేవెళ్ల, శంకర్‌పల్లి ప్రాంతాలతో పాటు మహబూబ్‌నగర్, వికారాబాద్ తదితర ప్రాంతాల నుంచి విధులకు వస్తున్నారని, ఇబ్రహీంపట్నం వరకు ప్రతిరోజూ రాకపోకలు చేయడం వల్ల సమయం, రవాణా పరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొంటున్నారు.సిబ్బంది అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలికమిషనరేట్‌కు సిబ్బంది కేటాయింపు విషయంలో వారి సీనియారిటీ, స్థానిక ప్రాంతం, నివాస ప్రాంతం, విధి నిర్వహణ అవసరాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవడంతో పాటు, సిబ్బంది అభిప్రాయాలను కూడా అధికారులు తెలుసుకోవాలని కోరుతున్నారు. అలా చేస్తే సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని చెబుతున్నారు.ప్రజలకు కూడా కమిషనరేట్ కార్యాలయానికి చేరుకోవడం సులభంగా ఉండేలా, పరిపాలనా సౌలభ్యం, రవాణా సౌకర్యం, అత్యవసర విధుల నిర్వహణ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌ను ఇబ్రహీంపట్నం నుంచి శంషాబాద్ లేదా తుక్కుగూడ ప్రాంతానికి మార్చే అంశాన్ని పరిశీలించాలని పోలీస్ సిబ్బంది, ప్రజలు కోరుతున్నారు.ఈ విషయంపై పోలీస్ ఉన్నతాధికారులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించి, సిబ్బంది మరియు ప్రజల ఇబ్బందులను పరిష్కరించే విధంగా తగిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## సెప్టెంబర్ 7నుంచి అసెంబ్లీ సమావేశాలు

-మొదటిపేజీ తరువాయి

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రజా ప్రాముఖ్యత కలిగిన అంశాలపై ప్రశ్నలు ఇవ్వాలని ఎమ్మెల్యేలకు శాసనసభ కార్యదర్శి సూచించారు. వచ్చే నెల 2లోపు ఇవి అందించాలని తెలిపారు. రూల్-39 ప్రకారం సభ్యులు అడిగే ప్రశ్నలకు సభలో మంత్రులు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. ముందస్తు ప్రశ్నలను సంబంధిత శాఖలకు పంపించి తెలంగాణ ప్రభుత్వం సమాధానాలు సిద్ధం చేయనుంది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు శాసన సభ్యులకు కార్యదర్శి రేండ్ల తిరుపతి లేఖ రాశారు.

## 'సర్' నోటీసుల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**హైదరాబాద్:** ఎస్ఐఆర్‌లో నోటీసుల ప్రక్రియను పకడ్బందీగా, ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని కలెక్టర్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. బీఎల్వోలు ఓటర్లకు నోటీసులు వ్యక్తిగతంగా ఇవ్వాలని సీఈవో స్పష్టం చేశారు. రెండు రోజుల ముందు విచారణ ప్రాంతం, తేదీ, సమయం ఓటర్లకు తెలపాలన్నారు.

# ఫీజుల బకాయిలు విడుదల చేయాలి

**విద్యార్థుల భవిష్యత్తు కోసం బీజేపీ పోరాటం**
**శంషాబాద్‌లో 'ఫీజుల బకాయి బీజేపీ లడాయి' నిరసన దీక్ష, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్**

శంషాబాద్, ఆగస్టు 29 (తెలుగు జ్యోతి): విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శంషాబాద్‌లో 'ఫీజుల బకాయి బీజేపీ లడాయి' పేరుతో నిరసన దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ దీక్షకు విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున హాజరై మద్దతు తెలిపారు. పెండింగ్ ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు, విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా



దీక్షలో పాల్గొన్న బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకుండా వెంటనే పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయాలని అన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతంగా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. విద్యార్థుల పక్షాన బీజేపీ ఎల్లప్పుడూ నిలుస్తుందని, వారి భవిష్యత్తు కోసం అవసరమైతే ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని



నాయకులు స్పష్టం చేశారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువకులు దీక్షలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మాజీ మాజీ ఉపాధ్యక్షులు దేపల్లె అశోక్ గౌడ్ ,బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు రణధీర్ గౌడ్, బిజెపి మాజీ అధ్యక్షుడు ఎర్రవేల్లి నాగరాజ్ చారి, బిజెపి వివిధ మండలాధ్యక్షులు, బిజెపి నాయకులు కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్‌పై అపోహలకు తావులేదు




**రిజిస్ట్రార్ రికార్డులే ఆధారం.. చట్టబద్ధ పాలక మండలి కొనసాగుతోంది: కె. సురేందర్ రెడ్డి**

తెలుగు జ్యోతి ఆగస్టు 29 హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్ పాలక మండలి విషయంలో కొంతకాలంగా నెలకొన్న సందిగ్ధతకు అధికారిక రికార్డుల ఆధారంగా స్పష్టత వచ్చిందని సంస్థ అధ్యక్షుడు కె. సురేందర్ రెడ్డి తెలిపారు. జిల్లా రిజిస్ట్రార్ వారి ప్రొసీడింగ్స్ నెం. 2430/సొజ/1986, తేదీ 24-08-2026 ప్రకారం తాను అధ్యక్షుడిగా, కిలారు రాజేశ్వర రావు కార్యదర్శిగా చట్టబద్ధంగా నమోదు చేయబడి ఉన్నామని ఆయన వెల్లడించారు. సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్‌కు ప్రస్తుతం తామే చట్టబద్ధంగా కొనసాగుతున్న పాలక మండలిగా ఉన్నామని తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా రిజిస్ట్రార్ వారు 09.10.2024న ధృవీకరించారని



పేర్కొన్నారు. సంస్థకు సంబంధించిన వ్యవహారాల్లో వాస్తవాలను పక్కనపెట్టి అనవసరమైన అపోహలు, గందరగోళం సృష్టించడం సరికాదని ఆయన అన్నారు.
సంస్థ బై-లాస్ ప్రకారం సక్రమమైన ఎన్నికలు నిర్వహించి కొత్త పాలక మండలిని ఎన్నుకునే వరకు ప్రస్తుత పాలక మండలే కొనసాగుతుందని సురేందర్ రెడ్డి స్పష్టం చేశారు. సంస్థ పరిపాలనలో నిబంధనలు, చట్టపరమైన విధానాలు, సభ్యుల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్ ప్రతిష్టను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. సంస్థ సభ్యులు అధికారిక రికార్డులను పరిశీలించి వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకోవాలని కోరారు. ఎలాంటి వివాదాలకూ తావులేకుండా బై-లాస్




ప్రకారం భవిష్యత్‌లో ఎన్నికలు నిర్వహించి ప్రజాస్వామ్య బద్ధంగా పాలక మండలిని ఏర్పాటు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని సురేందర్ రెడ్డి తెలిపారు.
"అధికారిక రికార్డులు, సంస్థ బై-లాస్ ప్రకారమే అన్ని నిర్ణయాలు ఉండాలి. సంస్థ ప్రయోజనాలే మా ప్రధాన లక్ష్యం" అని సురేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# హిమాలయాల్లో 'మంచు' ముప్పు

నేపాల్‌లో ఇటీవల సంభవించిన హిమానీనద విపత్తు భారత్‌కు మరోసారి హెచ్చరికలు జారీ చేసింది. హిమాలయ పర్వతాల్లోని మంచు సరస్సులు బద్దలైతే ఎంతటి విధ్వంసం సంభవిస్తుందో నేపాల్ ఘటన స్పష్టం చేస్తోంది. అదే సమయంలో భారత్‌లో కూడా వందల సంఖ్యలో ప్రమాదకర హిమానీనద సరస్సులు ఉన్నట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. దీంతో వాటిపై నిరంతర నిఘా, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు ఎంతవరకు సిద్ధంగా ఉన్నాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వే ప్రకారం, భారత హిమాలయ ప్రాంతంలో దాదాపు 7,500 హిమానీనద సరస్సులు ఉన్నాయి. వీటిలో సుమారు 10 శాతం కంటే దాదాపు 750 సరస్సులు సిక్కింలోనే ఉన్నట్లు అంచనా. వీటిలో 25 సరస్సులను అత్యంత ప్రమాదకరమైనవిగా గుర్తించారు. హిమాలయ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరగడం, మంచు కరుగుదల, వర్షపాతంలో మార్పులు వంటి పరిణామాలు ఆ సరస్సులపై ప్రభావం చూపుతున్నాయి.

**దిగువ ప్రాంతాల్లో విధ్వంసం!**

హిమానీనదాల నుంచి కరిగిన మంచు, నీరు చేరి ఏర్పడే సరస్సులు కాలక్రమంగా భారీగా విస్తరించే అవకాశం ఉంటుంది. సరస్సులను చుట్టుముట్టిన మంచు, రాళ్ల గోడలు బలహీనపడితే ఒక్కసారిగా నీరు బయటకు రావచ్చు. దీనినే గ్లేషియల్ లేక్ ఔట్?బర్స్ట్?ఫ్లడ్(+శ్రీఎఫ్) అంటారు. ఇలాంటి వరదలకు భారీ నీటితోపాటు మట్టి, రాళ్లు, మంచు కూడా కలవడంతో దిగువ ప్రాంతాల్లో విధ్వంసం మరింత పెరుగుతుంది. అయితే భారత్?లో హిమానీనద సరస్సుల ముప్పు సిక్కింకే పరిమితం కాదు. గంగా నదీ పరివాహక ప్రాంతంలోనే సుమారు 4700 సరస్సులు ఉన్నట్లు అంచనాలు వెలువడుతున్నాయి. ఆ నదీ పరివాహక ప్రాంతం 2.5 లక్షల చదరపు కిలోమీటర్లకుపైగా విస్తరించి ఉంది. వీటిలో ఏదైనా అత్యంత ప్రమాదకర సరస్సు ఒక్కసారిగా బద్దలైతే దిగువ ప్రాంతాల్లోని గ్రామాలు, పట్టణాలు, రహదారులు, వంతెనలు, విద్యుత్ ప్రాజెక్టులు, ఇతర కీలక మౌలిక సదుపాయాలకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ముఖ్యంగా పర్వత



ప్రాంతాల్లో లోయలు ఇరుకుగా ఉండటంతో వరద ప్రవాహం మరింత వేగంగా కిందకి దూసుకెళ్లే ప్రమాదం ఉంటుంది.

**సౌత్ లొనాక్ విపత్తు మర్చిపోలేం**

భారత్ ఇప్పటికే ప్రమాదాన్ని చవిచూసింది. 2023 అక్టోబర్ 3వ తేదీన సిక్కింలోని సౌత్ లొనాక్ సరస్సులు వద్ద భారీ విపత్తు సంభవించింది. సరస్సులోకి భారీగా మంచు, రాళ్లు విరిగిపడటంతో ఒక్కసారిగా పెద్ద అల ఏర్పడింది. సుమారు 20 మీటర్ల ఎత్తున ఎగిసిన ఆ నీటి అల దిగువ ప్రాంతాల వైపు దూసుకెళ్లింది. ఆ వరద ప్రవాహానికి జల విద్యుత్ ప్రాజెక్టులు, వంతెనలు, రహదారులు, నివాస ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఆ ఘటన హిమానీనద సరస్సుల ప్రమాద తీవ్రతను దేశం ముందు స్పష్టంగా ఉంచింది.
నేపాల్‌లో జరిగిన తాజా విపత్తు మరో కోణాన్ని బయటపెట్టింది. మంచు లేదా రాళ్లు విరిగిపడటం, ఆ తర్వాత భారీగా మట్టి, రాళ్ల ప్రవాహం ఏర్పడటం, తాత్కాలికంగా సరస్సు ఏర్పడటం, చివరకు ఆకస్మిక వరదగా మారడం, ఇలా ఒకదాని తర్వాత ఒకటి వరుసగా జరిగే ప్రమాదాలను క్యాస్కేడింగ్ హజార్డ్స్ అంటారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సభ్యుడు కృష్ణ వత్స ప్రకారం, ఇలాంటి పరిణామాలు చాలా వేగంగా చోటుచేసుకోవచ్చు. దిగువ ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అప్రమత్తం చేయడానికి చాలా తక్కువ సమయం ఉండే అవకాశం ఉంది. "ప్రస్తుతం హిమాలయాల్లో సుమారు 200 హిమానీనద సరస్సులు ఉండగా, వాటిలో కనీసం 50 నుంచి 60 వరకు అధిక ప్రమాదకరమైనవిగా వర్గీకరణ జరిగింది. ఉష్ణోగ్రతలు పెరిగి హిమానీనదాలు కరగడంతో సరస్సుల వంటి నిర్మాణాల్లో భారీ పరిమాణంలో కరిగిన నీరు పేరుకుపోతుంది. ఒకవేళ భూకంపం సంభవించినా లేదా సరస్సు గట్లలో పగుళ్లు ఏర్పడినా, ఎత్తైన ప్రదేశాల్లో ఉన్న నీరు అపారమైన వేగంతో కిందికి దూసుకువస్తుంది. ఇది ఆ ప్రవాహాన్ని ఉగ్రరూపం దాల్చే వరదగా మార్చి, దాని మార్గంలో ఉన్న ఇళ్లు, హోటళ్లు, రోడ్లు లేదా వంతెనలు వంటి ప్రతిదాన్నీ కొట్టుకుపోతుంది."

## ఖర్గే సభా వేదికను శుద్ధి చేయడం నేరమే

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభ నిర్వహించిన వేదికను శుద్ధీకరణ చేసిన ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో జరిగిన ఆ ఘటన నేరమని అన్నారు. ఆ వ్యవహారంపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు. బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరారు. ఈ మేరకు దిల్లీలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో పలు వ్యాఖ్యలు చేశారు హల్ద్వానీ రామ్‌లీలా మైదానంలో ఆగస్టు 8వ తేదీన ఖర్గే కాంగ్రెస్ సభలో ప్రసంగించారు. ఆయన ప్రసంగం అనంతరం ఆగస్టు 10వ తేదీన కొందరు అక్కడ శుద్ధీకరణ కార్యక్రమం నిర్వహించినట్లు కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఆ ఘటనను ప్రస్తావించిన రాహుల్, శుద్ధీకరణ పేరుతో దళితులను అంటరానివారిగా చూపుతున్నారని విమర్శించారు. శుద్ధీకరణ అనేది అంటరానితనానికి మరో పేరు అంటూ అభిప్రాయపడ్డారు. 'దళితులు తాకకూడని వారు, అపవిత్రులు అన్న భావనను ఇది వ్యక్తం చేస్తోంది. రాజ్యాంగం అంటరానితనాన్ని నిషేధించింది. అలాంటి చర్యలు నేరం' అని రాహుల్ అన్నారు.

**'బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు చెందిన వారే'**

అయితే ఆ ఘటనలో ఆర్ఎస్ఎస్, బీజేపీకి చెందిన వారే ఉన్నారని, ఉత్తరాఖండ్ బీజేపీ అధ్యక్షుడు మహేంద్ర భట్ శుద్ధీకరణ కార్యక్రమాన్ని సమర్థించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. 'బీజేపీ ఉత్తరాఖండ్ అధ్యక్షుడే శుద్ధీకరణను సమర్థిస్తున్నారు. అదే సమయంలో ప్రధాని మోదీ తాను అన్ని కులాలకు చెందిన వ్యక్తినని చెబుతున్నారు. మరి దళిత నాయకుడికి జరిగిన అవమానంపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు' అంటూ ప్రశ్నించారు. ఇక ఆగస్టు 13వ తేదీన రాజ్యసభలో ఆ అంశాన్ని మల్లికార్జున ఖర్గే ప్రస్తావించారని రాహుల్ గాంధీ ప్రస్తావించారు. ఘటనకు పాల్పడిన వారిపై అంటరానితన నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఖర్గే డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. 'కాంగ్రెస్ అధ్యక్షుడి తరఫున మేం న్యాయం కోరుతున్నాం. ఉత్తరాఖండ్‌లో ఖర్గేకు న్యాయం జరగాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయనకు న్యాయం జరిగే చూడాలి' అని రాహుల్ అన్నారు.

**'దళితలను గౌరవించేందుకు బీజేపీ సిద్ధంగా లేదు'**

ఘటనను కేవలం ఒక రాజకీయ వివాదంగా చూడకూడదని, దేశంలో కుల వివక్షకు సంబంధించిన సమస్యగా చూడాలని రాహుల్ కోరారు. దళితలను గౌరవించేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ సిద్ధంగా లేవని ఆరోపించారు. దేశంలో దళితులపై వివక్ష ఇంకా కొనసాగుతోందని అన్నారు. రాజ్యాంగం ఇలాంటి వివక్షను నిషేధించినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో దళిత పిల్లలను పాఠశాలల్లో మరుగుదొడ్లు శుభ్రం చేయించడం, నేలలు ఊడ్చించడం వంటి ఘటనలు జరుగుతున్నాయంటూ ఆరోపణలు చేశారు. గ్రామాల్లో సామూహిక బావుల నుంచి దళితులకు నీళ్లు తీసుకునేందుకు అనుమతి ఇవ్వని ఘటనలు ఉన్నాయని కాంగ్రెస్ అగ్రనేత అన్నారు. కొన్ని టీ దుకాణాల్లో దళితుల కోసం ప్రత్యేకంగా పేపర్ లేదా ప్లాస్టిక్ కప్పులు, ఇతరుల కోసం గాజు కప్పులు ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. దళిత వరుడు గుర్రంపై ఊరేగింపుగా వెళ్లే సమయంలో దాడులకు గురవుతారనే భయంతో హెల్మెట్ ధరించే పరిస్థితులు కూడా ఉన్నాయని అన్నారు. ఇదే మన దేశ వాస్తవ పరిస్థితి అంటూ వ్యాఖ్యానించారు.

**'రెండు సిద్ధాంతాల మధ్య పోరాటం'**

దేశంలో ప్రస్తుతం రెండు సిద్ధాంతాల మధ్య పోరాటం జరుగుతోందని రాహుల్ గాంధీ అన్నారు. ఒకవైపు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ వంటి నాయకుల ఆలోచనలతో రూపొందిన రాజ్యాంగం ఉందని, మరోవైపు బీజేపీ, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. 'వేల సంవత్సరాలుగా దళితులపై హింస, వివక్ష కొనసాగింది. రాజ్యాంగం దాన్ని చట్టవిరుద్ధం చేసింది. అయినప్పటికీ నేటికీ ఇలాంటి ఘటనలు కనిపిస్తున్నాయి' అని అన్నారు. అదే విషయాన్ని ప్రస్తావిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, రాజస్థాన్ కాంగ్రెస్ నేత టికారామ్ జూలీ, కేంద్ర మాజీ మంత్రి జితిన్ రామ్? మాంఝీ వంటి దళిత నేతలు వేర్వేరు సందర్భాల్లో ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నారని రాహుల్ పేర్కొన్నారు. ఒక దళితుడు ఎంత విజయవంతమైతే, అతడిపై దాడులు అంత తీవ్రంగా ఉంటాయని అన్నారు. అయితే హల్ద్వానీ ఘటనపై కాంగ్రెస్ విమర్శలు చేయడాన్ని ఇప్పటికే బీజేపీ ఖండించింది. పార్టీ ఇలాంటి కార్యకలాపాలను సమర్థించదని కేంద్ర మంత్రి జేపీ నడ్డా గతంలో స్పష్టం చేశారు. ఘటనపై దర్యాప్తు చేస్తామని తెలిపారు.

## ఎల్ఓసీ వద్ద పాక్ డ్రోన్ కలకలం

జమ్ముకశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ డ్రోన్ సంచారం కలకలం రేపింది. ఎల్ఓసీ వెంబడి మెంధర్ సెక్టార్‌లోని బాలాకోట్ ప్రాంతంలో శుక్రవారం రాత్రి డ్రోన్ చక్కర్లు కొట్టడాన్ని భద్రతా దళాలు గుర్తించాయి. దీంతో అప్రమత్తమైన భద్రతా బలగాలు సరిహద్దు జిల్లాలను జల్లెడపడుతున్నాయి. డ్రోన్ ఏదైనా అనుమానాస్పద వస్తువులను జారవిడిచిందా? లేదా ఏమైనా తీసుకెళ్లిందా? అనే కోణంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. అధికారుల తెలిపిన వివరాల ప్రకారం, బాలాకోట్ ప్రాంతంలోని బెహ్రూటి గ్రామం వద్ద రాత్రి 8:05 గంటల ప్రాంతంలో ఓ డ్రోన్ కనిపించింది. కొంతసేపు ఆ ప్రాంతంలో చక్కర్లు కొట్టిన డ్రోన్, అనంతరం సరిహద్దుకు సమీపంలోని మంగళ్‌నార్-దబ్రోట్ వైపు కదిలినట్లు అధికారులు గుర్తించారు. ఆ తర్వాత కొద్దిసేపటికే తిరిగి పాకిస్థాన్ వైపు వెళ్లిపోయినట్లు గుర్తించారు. దీంతో అప్రమత్తమైన బలగాలు నిఘాను మరింత పెంచాయి. తెల్లవారుజామున రంగంలోకి దిగి ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాయి. అలాగే సరిహద్దు ప్రాంతంలో భద్రతా దళాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయని అధికారుల చెప్పారు. డ్రోన్ కదలికలపై నిఘా కొనసాగుతోందని, అనుమానాస్పదంగా ఏదైనా గుర్తిస్తే వెంటనే చర్యలు తీసుకునేందుకు బలగాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. పూంచ్‌తో పాటు జమ్ము ప్రాంతంలోని మరికొన్ని జిల్లాల్లోనూ భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. ఉధంపూర్, కరువా, రాజౌరి జిల్లాల పరిధిలోని దట్టమైన అటవీ ప్రాంతాల్లో పోలీసులు, సైన్యం, సీఆర్పీఎఫ్ బలగాలు సంయుక్తంగా బరిలోకి దిగాయి. శుక్రవారం సాయంత్రం నుంచి ఉధంపూర్-కరువా అటవీ బెల్ట్‌లోని కుబాన్, నగేన్, ఖత్రైల్, గోడు ఫలాల్, పదేతర్, చోర్ మొట్టు, కియా, ఖేబా, భేద్, మార్తా, జోఫర్ తదితర మారుమూల గ్రామాలను జల్లెడపడుతున్నాయి.

**ఇద్దరు సాయుధులు**

ఇదే సమయంలో రాజౌరి జిల్లాలోని గైబాస్, మిథియాని, మోగ్లా, నర్లా ప్రాంతాల్లో ఇద్దరు సాయుధులు సంచరిస్తున్నట్లు గ్రామస్థులు సమాచారం ఇవ్వడంతో సైన్యం రంగంలోకి దిగింది. బలగాలు ఆ ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. దట్టమైన అడవులు, కొండ ప్రాంతాల గుండా గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. అనుమానితులు ఉగ్రవాదులై ఉండొచ్చన్న అనుమానంతో పోలీసులు, సైన్యం, పారామిలిటరీ బలగాలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. అయితే ఇప్పటి వరకు ఆ సాయుధుల గురించి ఎటువంటి సమాచారం లభించలేదు. ఈ ఏడాది ప్రారంభంలోనూ పాకిస్థాన్?కు చెందిన డ్రోన్లు జమ్ముకశ్మీర్?లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా భద్రతా దళాలు తిప్పికొట్టాయి. మార్చి 1న జమ్ముకశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో నియంత్రణ రేఖ వద్ద పాకిస్థాన్‌కు చెందిన డ్రోన్లు భారత గగనతలంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించాయి. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు సరిహద్దుల గుండా చొరబడేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, భారత భద్రతా దళాలు వాటిని ఎప్పటికప్పుడు తిప్పికొడుతున్నాయి. ప్రస్తుతం ఉధంపూర్, కరువా, రాజౌరి, పూంచ్ జిల్లాల్లో కొనసాగుతున్న తనిఖీలతో కొంత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇదిలా ఉండగా కొంతకాలం క్రితం జమ్మూకశ్మీర్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి భారీగా మాదక ద్రవ్యాలు పట్టుబడ్డాయి. పాకిస్థాన్ నుంచి వచ్చిన డ్రోన్ ద్వారా వాటిని జారవిడిచినట్లు అధికారులు అనుమానించారు. ఫిబ్రవరి 13న అర్థరాత్రి జరిగిన ఈ ఘటనలో 6.5 కిలోలకు పైగా హెరాయిన్‌ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. పట్టుబడిన మాదక ద్రవ్యాల విలువ రూ.40 కోట్లకు పైగా ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ప్రస్తుతం జరిగిన ఈ ఘటనలో కూడా పాకిస్థాన్ డ్రోన్ 'ఏదైనా అనుమానాస్పద వస్తువు విడిచిందా' అనే విషయంపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223